# ఈ రోజు

సంపుటి 3 సంచిక 224 | హైదరాబాద్, సెప్టెంబరు 22 శుక్రవారం 2023 | 4 పేజీలు | వెల : 2.00




సిరిసిల్ల పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, పద్మశాలి సంఘం నాయకులు

- రాజన్న సిరిసిల్ల జిల్లా



# రాజ్యసభలో ఏకగ్రీవం

## మూజువాణి ఓటుతో మహిళాబిల్లుకు ఆమోదం

### సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్

### ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్రతిపక్షాల విమర్శలు

### ప్యానల్‌ను మహిళా సభ్యులతో విస్తరించిన ఛైర్మన్

న్యూఢిల్లీ : ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టరూపం దాల్చనుంది. ఇప్పటికే లోక్‌సభ ఆమోదించిన ఈ బిల్లును రాజ్యసభ గురువారం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇక రాష్ట్రపతి ఆమోదం మిగిలింది. అది లాంఛనమే కావడంతో బిల్లు త్వరలోనే చట్టంగా మారనుంది. అయితే, దీని ఫలాలు అందడానికి మాత్రం మహిళాలోకం 2029 వరకు నిరీక్షించాల్సిఉంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తరువాతే రిజర్వేషన్లు అమలులోకి వస్తాయంటూ బిల్లులోకి పేర్కొనడమే దీనికి కారణం. రాజ్యసభలో గురువారం జరిగిన చర్చలో పాల్గన్న ప్రతిపక్షాల సభ్యులు ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఒబిసి మహిళలకు ప్రత్యేక కోటా ఇవ్వకపోవడాన్ని కూడా పలువురు సభ్యులు తప్పు పట్టారు. రాజ్యసభలో సుదీర్ఘంగా దాదాపు పది గంటల పాటు చర్చ కొనసాగింది. సందేహాలకు సమాధానమిచ్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రతిపక్ష సభ్యుల విమర్శలను తోసిపుచ్చారు. ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. అనంతరం జరిగిన ఓటింగ్‌లో సభ్యులందరూ ఏకగ్రీవంగా బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారు. లోక్‌సభలో మాన్యువల్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ప్రభుత్వం రాజ్యసభలో ఎలక్ట్రానిక్ డివైస్ ద్వారా ఓటింగ్ నిర్వహించింది. గురువారం జరిగిన చర్చ సందర్భంగా అధ్యక్ష స్థానంలో అధికసమయం మహిళలే కనిపించారు.

(మిగతా 2లో..)

# అంగన్‌వాడీ.. వేడి!

- పది రోజులుగా టీచర్లు, హెల్పర్ల సమ్మె
- కలెక్టరేట్ల ముట్టడితో పలు చోట్ల ఉద్రిక్తత
- ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు ప్రణాళిక
- నేడు రిలే దీక్షలు, 24న రౌండ్‌టేబుల్ భేటీ
- 26న హైదరాబాద్‌లో ధర్నాకు కార్యాచరణ



హైదరాబాద్, సెప్టెంబరు 21 : సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన సమ్మె ఉధృత రూపం దాలుస్తోంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 11 నుంచి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందే. అంగన్‌వాడీ ఉద్యోగులకు రూ. 26వేల వేతనం ఇవ్వడంతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ. 5లక్షల చొప్పున ఇవ్వాలని, గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం చేపట్టిన కలెక్టరేట్ల ముట్టడితో పలు జిల్లాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

(మిగతా 2లో..)

## కెనడా పౌరులకు వీసా జారీని నిలిపివేసిన భారత ప్రభుత్వం



న్యూఢిల్లీ : భారత్–కెనడాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగు తున్నాయి. తాజాగా గురువారం కెనడా పౌరులకు వీసా జారీని భారత ప్రభుత్వం నిలిపివేసింది. వీసాలు జారీ చేసే కెనడాలోని భారతీయ హై కమిషన్ ఈ మేరకు తమ అధికారిక వెబ్‌సైట్‌లో ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఇండియన్ మిషన్ నోటీసు'ను ఉటంకిస్తూ BLS ఇండియా వీసా దరఖాస్తు కేంద్రం ఈ ప్రకటన జారీ చేసింది. BLS కెనడాలో భారతీయ వీసా సేవలను అందిస్తుంది. భారత్‌లో ఉంటున్న కెనడా పౌరులు జాగ్రత్తగా ఉండాలని ట్రూడో ప్రభుత్వం సలహా జారీ చేసిన కొన్ని గంటల్లోనే భారత ప్రభుత్వం కూడా సూచనలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 'కెనడాలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ అండతో జరుగుతున్న విద్వేషపూరిత నేరాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు తమ ప్రయాణాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఇండియా వ్యతిరేక ఎజెండాను వ్యతిరేకిస్తున్న భారత ప్రజలను, మన దౌత్యవేత్తలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల కాలంలో బెదిరింపులు వస్తున్నాయి. అందువల్ల అలాంటి హింసాత్మక ఘటనలు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లద్దని కోరుతున్నాం' అని కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన విడుదల చేసింది.

## గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా బైడెన్‌ను ఆహ్వానించిన భారత్



ఢిల్లీ: వచ్చే ఏడాది జనవరి 26న జరగబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు ఆహ్వానం అందింది. ఇటీవలే ఢిల్లీలో జరిగిన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా నిర్వహించిన ద్వైపాక్షిక చర్చల సమయంలో బైడెన్‌ను ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, భారత్ ప్రతి ఏడాది గణతంత్ర వేడుకలకు ప్రపంచ దేశాల నేతలను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా భారత్ ఆహ్వానాన్ని అంగీకరించి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇప్పుడు బైడెన్ కూడా మోదీ ఆహ్వానాన్ని అంగీకరిస్తే.. గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అమెరికా రెండో అధ్యక్షుడిగా బైడెన్ నిలుస్తారు.

# ఢిల్లీలో స్క్రీనింగ్ కమిటీ భేటీ..

## అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశమైంది. స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ నేతృత్వంలో సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. సమావేశానికి మాణిక్ రావు ఠాక్రే, పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ, భట్టి విక్రమార్క, జిగ్నేష్ మేహావని, బాబా సిద్ధిక్ హాజరయ్యారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే వారి నుంచి కాంగ్రెస్ దరఖాస్తులను స్వీకరించింది. దీంతో భారీగానే అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కొన్ని చోట్ల ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. త్వరలోనే ఫస్ట్ విడుదల చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది.

ఇదిలా ఉంటే అక్టోబర్ మొదటి వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇప్పటికే అధికార పార్టీ బీఆర్ఎస్ తొలి లిస్ట్‌ను విడుదల చేసింది. ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక పూర్తయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన నివేదిక రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం హైకమాండ్ ముందు పెట్టినట్లు సమాచారం. ఇదిలా ఉంటే మొత్తం 300 మంది పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. చివరికి ఎవర్ని అదృష్టం వరిస్తుందో మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

## తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ నూతన ఛైర్మన్‌గా బక్కి వెంకటయ్య

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నూతన ఛైర్మన్‌ను, సభ్యులను ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా మెదక్‌కు చెందిన బక్కి వెంకటయ్య నియామకమయ్యారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నియమించారు. సభ్యులుగా కుస్రం నీలాదేవి (ఆదిలాబాద్), రాంబాబు నాయక్ (దేవరకొండ), కొంకటి లక్ష్మీనారాయణ (కరీంనగర్), జిల్లా శంకర్ (నల్గొండ జిల్లా), రేణికుంట ప్రవీణ్ (ఆదిలాబాద్)ను నియమించారు. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## హైదరాబాద్‌కు మరో "వందేభారత్"..



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సెమీ హైస్పీడ్ వందే భారత్ రైళ్లు దేశంలోని వివిధ నగరాల మధ్య సేవలందిస్తున్నాయి. కాగా, రానున్న రోజుల్లో మరిన్ని రూట్లకు చైర్‌కార్, స్లీపర్, మినీ వందే భారత్ రైళ్ల సర్వీస్‌లను విస్తరించాలని కేంద్రంలోని ప్రధాని మోదీ సర్కార్ యోచిస్తోంది. ఇక, సెప్టెంబర్ 24న మరో తొమ్మిది కొత్త వందే భారత్ రైళ్లు పట్టాలపైకి తీసుకొచ్చేందుకు ముహూర్తం ఖరారు చేసింది. పూరీ– రూర్కెలా, కాసర్‌గోడ్– త్రివేంద్రం, ఉదయపూర్– జైపూర్, రాంచీ–హౌరా, తిరునెల్వేలి– చెన్నై, పాట్నా–హౌరా, హైదరాబాద్– బెంగళూరు, జామ్‌నగర్– అహ్మదాబాద్, విజయవాడ– చెన్నై రూట్లలో ఈ కొత్త వందే భారత్ ట్రైన్లు సేవలందించబోతున్నట్లు తెలుస్తోంది. ఇక హైదరాబాద్ – బెంగళూరుల మధ్య ప్రారంభం కానున్న వందే భారత్ రైలు కాచిగూడ నుంచి యశ్వంత్ పూర్‌కు మధ్య తిరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ఈనెల 24వ తేదీన 12.30 గంటలకు ప్రారంభిస్తారు. ఉదయం 5.30 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం రెండు గంటలకు వందేభారత్ రైలు యశ్వంత్ పూర్‌కు చేరుకుంటుంది. మధ్యలో మహబూబ్ నగర్, కర్నూలు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం స్టేషన్లలోనే ఆగుతుంది. మధ్యాహ్నం 2.45 గంటలకు యశ్వంత్‌పూర్ లోబయలుదేరి రాత్రి 11.15 గంటలకు కాచికూడ చేరుకుంటుంది. ఈ నెల 24న ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో మొత్తం తొమ్మిది వందేభారత్ రైళ్లను ఒకేసారి ప్రారంభించనున్నారు.

# అంగన్‌వాడీ.. వేడి!

(మొదటి పేజీ తరువాయి)

దీంతో అంగన్‌వాడీలు సమ్మెను మరింత ఉధృతం చేశారు. ఈ మేరకు గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సత్యవతి రాథోడ్ ఇంటిని ముట్టడించడంతోపాటు నాగర్‌కర్నూల్, పెద్దపల్లి కలెక్టరేట్ల ఎదుట ఆందోళనకు దిగారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకూ సమ్మెను విరమించేది లేదని, చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జేఏసీ నాయకురాలు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి పేర్కొన్నారు.

శుక్రవారం జిల్లాల వారీగా రిలే దీక్షలకు పిలుపునిచ్చామని, 24న రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నామని, 26న కార్మిక, ఉద్యోగ సంఘాలతో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. గత నెల 18న మంత్రి సత్యవతితో జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం విస్మరించిందని దుయ్యబట్టారు. కాగా, సమ్మెను విరమించాలని అంగన్‌వాడీ టీచర్లను మంత్రి సత్యవతి రాథోడ్ ఓ ప్రకటనలో కోరారు. ఇతర రాష్ట్రాల కన్నా మెరుగైన వేతనం ఇస్తున్నామని, సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అయితే, ఈ ప్రకటనపై జేఏసీ నేతలు మండిపడుతున్నారు. కేంద్రంతో సంబంధం లేకుండా తమిళనాడు ప్రభుత్వం అంగన్‌వాడీలను పర్మనెంట్ చేసి, పే స్కేల్ అందిస్తున్నదని గుర్తు చేశారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద అస్సాంలో రూ.4లక్షలు, పశ్చిమ బెంగాల్‌లో రూ.3లక్షల చొప్పున అందిస్తున్నారని.. తెలంగాణలో మాత్రం అలాంటివేమీ లేకపోవడం శోచనీయమన్నారు.

**నెరవేరని హామీలు..**

అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించేందుకు గతంలో సీఎం కేసీఆర్ స్వయంగా వారిని ప్రగతి భవన్‌కు పిలిపించి.. సమావేశమయ్యారు. అంగన్ వాడీ వర్కర్‌గా ఉన్న పేరును అంగన్‌వాడీ టీచర్‌గా మార్చడంతోపాటు హామీల వర్షం కురిపించారు. కానీ ఏళ్లు గడుస్తున్నా సర్కారు మాత్రం ఇచ్చిన హామీల అమలుకు ఉపక్రమించడం లేదు. పేరులో టీచర్ హోదాను కల్పించినా.. ఆ మేరకు వారికి జీతం, సౌకర్యాలను కల్పించలేదు. అంగన్‌వాడీల్లో పని చేసే వారిలో ఎవరైనా ఉన్నత విద్యావంతులు ఉంటే వారికి ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు కల్పించడంతోపాటు డబుల్ బెడ్ రూం ఇళ్లను కట్టిస్తామని హామీ కూడా నెరవేరలేదు. అంతేకాదు.. అంగన్‌వాడీలకు కనీసం టీఏ, డీఏలు, గ్రాట్యూటీలను కూడా అందించడంలేదు. దేశంలోని అంగన్‌వాడీల్లో పని చేస్తున్న వారికి పదవీ విరమణ తరువాత గ్రాట్యూటీ అందించాలని సుప్రీం కోర్టు గత ఏడాది ఏప్రిల్ 25న కేంద్రంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అయినా ఇంతవరకూ రాష్ట్రంలో వీటి అమలుకు చర్యలు లేవు.

**సంక్షేమ పథకాలకూ అనర్హులే..**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సైతం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు అందడం లేదు. కల్యాణలక్ష్మి, ఆస రా పథకాలకు వీరు అర్హులు కాదని గతంలోనే ప్రభు త్వం ఉత్తర్వులు విడుదల చేసింది. అర్బన్‌లో రూ.2లక్షలు, రూరల్‌లో రూ.1.5లక్షల లోపు ఆదాయ పరిమితి ఉన్న వారు ఈ పథకాలకు అర్హులే. ప్రస్తుతం అంగన్‌వాడీ టీచర్లకు నెలకు రూ.13,550, హెల్పర్‌కు రూ.7,800 చొప్పున వేతనాలు ఇస్తున్నారు. ఈ లెక్కన వీరు పథకాలకు అర్హులైనా ఎందుకు అందించడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ విషయమై వీరు ఆందోళన చేసినప్పుడల్లా.. ఈ పథకాలను వర్తింపజేస్తామంటూ సర్కారు కాలం వెళ్లదీస్తోందే తప్ప.. ఉత్తర్వులు మాత్రం జారీ చేయడం లేదు.

# రాజ్యసభలో ఏకగ్రీవం

(మొదటి పేజీ తరువాయి)

సభ ప్రారంభం కాకముందే వైస్ ఛైర్మన్ ప్యానల్‌ను మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ కోసం ప్రత్యేకంగా 13 మంది మహిళా సభ్యులతో ఛైర్మన్ జగ్‌దీప్ ధనఖర్ విస్తరించారు. సభ ప్రారంభమైనప్పుడు సీట్లో కొద్దిసేపు కనిపించిన ఆయన ఆ తరువాత తప్పుకున్నారు. బిల్లుపై చర్చ ప్రారంభమైనప్పుడు అధ్యక్షస్థానంలో పిటి ఉష ఉన్నారు. కాంగ్రెస్ సభ్యురాలు రంజీత్ రంజన్ చర్చను ప్రారంభించారు. అంతకుముందు న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘవాల్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ఉజ్వల యోజన, ముద్ర యోజన తదితర కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు అనంతరం చర్చను ప్రారంభించిన రంజీత్ రంజన్ చట్ట సభల్లో రిజర్వేషన్లు పొందడం మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు. ప్రధాని మోడీ మహిళలపై సానుభూతితో రిజర్వేషన్లు ఇస్తున్నట్లు బిజెపి ప్రచారం చేసుకుంటోందని, అది వాస్తవం కాదని చెప్పారు. వాస్తవానికి మోడీ సర్కారు హయంలో మహిళల స్థితిగతులు ఎలా ఉన్నాయో దేశంలో ప్రజలందరికి తెలుసని అన్నారు. దేశ రాజధానిలో బాక్సింగ్ క్రీడాకారిణిలు చేసిన ఆందోళన, మణిపూర్‌లో మహిళలను నగంగా ఊరుగించడం. హర్యానాలో దాడులు తదితర అంశాలను ఆమె ప్రస్తావించారు. 'మాకు హక్కులు కావాలి. మీ సానుభూతి కాదు' అని ఆమె అన్నారు. బిజెపి సభ్యుడు జెపి నడ్డా మాట్లాడుతూ మహిళలకు సాధికారత కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. ఎన్నికలలో లబ్ధి పొందడమే తమ లక్ష్యమైతే తక్షణమే రిజర్వేషన్లు అమలయ్యేలా బిల్లును తెచ్చేవారమని, చెప్పారు. ప్రభుత్వం నేరుగా లోక్‌సభ స్థానాలను రిజర్వు చేయలేదని అందువల్లే అమలుకు జాప్యం జరుగుతోందన్నారు. జనాభాలెక్కలు, నియోజకవర్గ పునర్విభజన పూర్తయిన తరువాత న్యాయవ్యవస్థ కన్నుసన్నల్లో ఆ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వంలో సభ్యుడిగా తాను వేనాడ్‌నో, అమేథినో, రాయబరేలినో రిజర్వు చేస్తే ఏమిటి పరిస్థితి అని ఆయన ప్రశ్నించారు.

**మరో జుమ్లా కాకూడదు : మల్లికార్జున ఖర్గే**

మోడీ ప్రభుత్వం అమలు చేసిన అనేక పథకాల తరహాలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా మరో జుమ్లా కాకూడదని కాంగ్రెస్ పార్టీపక్ష నేత మల్లికార్జున ఖర్గే అన్నారు. బిల్లు అమలుకు 2029 వరకు వేచి చూడాల్సి ఉండటం అనేక అనుమానాలకు అస్కారం కలిగిస్తోందని అన్నారు. బిల్లులో ఒబిసిలను విస్మరించారని చెప్పారు. ఇన్ని లోపాలున్నప్పటికీ బిల్లుకు మద్దతిస్తుండటం మహిళా రిజర్వేషన్ల పట్ల తమ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

# వెంకటీయ తండా గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్





వైరా డివిజన్ సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: వెంకటియా తండా గ్రామం కోమట్లగూడెం మాజీ ఎంపీటీసీ హీరాణి భర్త,సింగరేణి మండలం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు కరణ్ సింగ్ నాయక్ (బుధవారం) తెల్లవారుజామున హఠాత్తుగా స్వర్గస్తులైనారు. వారి భౌతిక కాయాన్ని నమస్కరించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అదే గ్రామంలో పర్యటిస్తూ ప్రజలు బాగోగులను తెలుసుకున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ కెసిఆర్ సంక్షేమ పథకాలు తండలో అందుతున్నాయో లేదో అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు ఇదే క్రమంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నట్లు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండలం జెడ్పీటీసీ వాండుకోత్ జగన్,పేరెపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, తాత వెంకన్న,జవాజి శ్రీను, బత్తుల శీను, రేవిందర్ రెడ్డి,ప్రభాకర్,పొలంపల్లి ఉపసర్పంచ్ మూతి కోటేశ్వర రావు,పెరెపల్లి ఉపసర్పంచ్ బుడిగం నరేన్, జుంకిలాల్,శివాజీ శ్రీను, వాంకుడోత్ సక్రు,మాజీ సర్పంచ్ భగవాన్ లాల్, భూక్య శివలాల్, బానోత్ రవి, పేదబోయిన సురేష్, ప్రభాకర్, సుడిగాలి మన్మధ రావు, ముత్త య్య, సాములు. సోమెలు, పచిపాల వెంకంట్, బొడ రవి, బానోత్ రాజేష్.కిరణ్, ధరవత్ వికాస్, భూక్యా మధు,రామారావు, పొడుగు హరీష్, నరేష్, రవికుమార్, శ్రీనివాన్, గ్రామస్తులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం.బాలమురళీధర్‌ను కలిసిన గంగాధర్



ఈరోజు ప్రతినిధి: ప్రమోషన్‌లలో, ఉద్యోగ విధుల్లో కుల వివక్షకు తావులేకుండా చేస్తానని విజయవాడ సీనియర్ డిపీఓ ఎం.బాలమురళీధర్ భారతీయ జనతా పార్టీ మీడియా శాఖ సభ్యులు, రైల్వే జోనల్ యూజర్స్ కన్సూమర్ సర్వీసెస్ సభ్యులు వుల్లూరు గంగాధర్‌కు హామీ ఇచ్చారు. గంగాధర్ పలు సమస్యల పరిష్కారానికి సీనియర్ డిపీఓ ఎం.బాలమురళీధర్‌ను ఆయన కార్యాలయంలో గురువారం కలిశారు. రైల్లేలోని పలు విభాగాల్లో విధుల నిర్వహణ, ప్రమోషన్లలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతుందని ఈ సమస్యను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పలు విభాగాల్లో ఖాళీగా వున్న ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. భర్త చనిపోయి నాలుగేళ్లుగా పెన్షన్ సెటిల్‌మెంట్ జరగని బాధితురాలి సమస్యను పరిష్కరించాలని డీపీఓ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీనియర్ డిపీఓ ఎం.బాలమురళీధర్ గారికి శాలువాతో గంగాధర్ సత్కరించారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ



సత్తుపల్లి సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: :సత్తుపల్లి. లో జరిగిన ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని నియోజకవర్గ హి హి హి ఇన్చార్జ్ పగిడి కత్తుల ఈదయ్య మాదిగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ 12 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలు ముగిశాయని రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు సత్తుపల్లి రింగు సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నీ చేపట్టి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని గురించి మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలు రేపటితో ముగిసిన సందర్భంగా వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మాటను నెరవేర్చుకోవాలని అందుకు ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో ఈ అంశం గురించి మాట్లాడాలని వర్గీకరణ చేయని పక్షంలో ప్రధాన పార్టీలకు రాజకీయ భవిష్యత్తు ఉండదని మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేసి ఈ సమావేశాన్ని ముగించారు, ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు గోలమూడి శ్రీనివాసరావు మాదిగ పరిగడుపు లక్ష్మణ్ మాదిగ, గొల్లమందల ముత్తారావు మాదిగ జోనల్లగడ్డ వెంకటేశ్వరరావు మాదిగ, కోట ప్రసాద్ మాదిగ, కోట బలరాం మాదిగ కంచ పోగుసురేష్ మాదిగ కలపాల యేసు మాదిగ అద్దంకి వెంకటేశ్వరరావు మాదిగ జానపాటి అశోక్ మాదిగ, తడిక మల్లదాసు మాదిగ, గంధం రాఘవ మాదిగ ఇతర నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ గారి కృషితో రోడ్ల అభివృద్ధికి రూ.17.60 కోట్ల నిధులు మంజూరు



వైరా డివిజన్ సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: వైరా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ కృషితో గిరిజన సంక్షేమ శాఖ నుండి 17.60 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు ఈనెల 5వ తేదీన గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు, కొణిజర్ల, ఏన్కూరు, సింగరేణి మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి ఈ నిధులు మంజూరయ్యాయి. జూలూరుపాడు మండలంలోని అనంతారం నుంచి నల్లబండబోడు వరకు బీటీ రోడ్ నిర్మాణానికి 4.50 కోట్ల రూపాయలు, తవిసిగుట్ట తండా నుంచి మాచినేనిపేట తండా వరకు రోడ్ అభివృద్ధి కోసం కోటి రూపాయలు, బోజ్యా తండా నుంచి రాజారావుపేట వరకు రోడ్డు అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరయ్యాయి. కొణిజర్ల మండలంలో పిడబ్ల్యూడి రోడ్డు నుంచి వయా లాలాపురం మీదుగా శాంతినగర్ ఎస్టీ కాలనీ వరకు రోడ్డు అభివృద్ధి కోసం 4.10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఏన్కూరు మండలంలోని హిమాంనగర్ నుంచి భద్రు తండా వరకు ఉన్న రోడ్డు అభివృద్ధికి 3.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. సింగరేణి మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలోని బానోత్ బిక్షం ఇంటి నుంచి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ వరకు బీటీ రోడ్ నిర్మాణానికి కోటి రూపాయలు, ఇదే గ్రామంలో ఆంజనేయస్వామి గుడి నుంచి చెక్ డాం వరకు బీటీ రోడ్ నిర్మాణానికి 2.50 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి పలుసార్లు విజ్ఞప్తి చేయటంతో ఈ నిధులు మంజూరు అయ్యాయి. గిరిజన మండలాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్లకు వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కరణ్ సింగ్ పార్ధీవ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



వైరా డివిజన్ సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: వెంకటియా తండా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ భర్త గుగులోత్ కరణ్ సింగ్ పార్ధివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, నాయకులు అజ్మీర వీరన్న, కారేపల్లి వెంకటేశ్వర ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బాణోత్ కుమార్, సర్పంచ్ మాలోత్ కిషోర్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్,మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్య రాంకిషోర్ నాయక్, యూత్ నాయకులు గుగులోత్ హారు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అంగోత్ మత్రు, బాణోత్ భాస్కర్, వాంకుడొత్ కరణ్ సింగ్, బీఆర్ఎస్ కార్యాలయం ఇంచార్జి తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె బాట పట్టిన మద్యాహ్నా బోజన కార్మికులు




సత్తుపల్లి (సెప్టెంబర్ 21)ఈరోజు ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె కు పిలుపునివ్వటంతో సత్తుపల్లి మండలంలోని మధ్యాహ్న బోజన కార్మికులు ఏ.ఐ.టీ.యూ.సి ఆద్వర్యంలో రెండవ రోజు సమ్మెలో భాగంగా సత్తుపల్లి మండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోపిడికి గురిచేస్తుందని, సరైన గుర్తింపు లేకుండా స్వచ్ఛంద కార్మికులని పేరు పెట్టి వారిని ఏళ్ల తరబడిగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో డబ్బులు పెంచి , కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , వంట సరుకులతో పాటు గ్యాస్, వంట పాత్రలు ప్రభుత్వమే మంజూరు చేయాలని, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెరిగిన నిత్యవసర సరుకులు ధరలకు అనుగుణంగా పిల్లవాడికి రూ.25 మెనూ చార్జ్ పెంచాలని, కార్మికులకు ప్రమాదభీమా రూ.ఐదు లక్షలు కల్పించాలని, వయసు మీద పడ్డ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. గత పది నెలలుగా రావాల్సినటువంటి మెస్ చార్జీలు, పెరిగిన వేతనం, తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు టి రామారావు, బసవయ్య, సిపిఐ మండల కార్యదర్శి తడికమల ఏబు, మధ్యాహ భోజన వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కె వెంకమ్మ, ఎం లక్ష్మి, ఎస్ కే రహీమున్నీసా ,జరీనా, వెంకటలక్ష్మి, వరలక్ష్మి ,నాగమణి, సీత ,శ్యామల ,వెంకటేశ్వరమ్మ , కనకదుర్గ,రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బజ్జ తండా గ్రామపంచాయతీ కార్యాలయ పనులు ప్రారంభం



వైరా డివిజన్ సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: సింగరేణి మండల పరిధిలోని పద్య తండ గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గురువారం నిర్మాణ పనులు గ్రామ సర్పంచ్ బానోత్ సంధ్య ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గతంలో ఉమ్మడి విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలో ఉన్న బడ్జెట్ తండాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత బడ్జెట్ తండాను కొత్త గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేశారు. నూతన పంచాయతీ కార్యాలయం నిర్మాణం కోసం ఐటిడిఏ నిధుల నుంచి 20 లక్షలు మంజూరు కాగా భవనం నిర్మాణం ప్రారంభం పట్ల గ్రామస్తులకు నూతన భవనం ఏర్పాటుతో పనులు శరవేగంగా జరుగుతాయని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల తహసిల్దార్ కార్యాలయంలో పానీలను తనిఖీ చేసిన ఆర్డిఓ.



వైరా డివిజన్ సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి సీలింగ్ భూమిని ఖమ్మం డివిజనల్ ఆఫీసర్ గణేష్,తాసిల్దార్ సురేష్ కుమార్ పరిశీలించారు.సీలింగ్ భూమి సర్వే నెంబర్121లో 54 ఎకరాలను548 సర్వే నంబర్లు గల 59ఎకరాలను మొత్తం భూమి113 ఎకరాలను ఖమ్మం డివిజనల్ ఆఫీసర్ గణేష్ తాసిల్దార్ సురేష్ కుమార్ పరిశీలించారు.ఈ సీలింగ్ భూమి కారేపల్లి రేంజ్ లో ఉండటం, ఈ భూమి గుట్టలు రాళ్లతో నిండి ఉండటంతో ఫారెస్ట్ శాఖకు బదలాయిస్తున్నామని తాసిల్దార్ తెలియజేశారు.ఈ సీలింగ్ భూమి ఫారెస్ట్ భూములకు గుట్టలకు ఆనుకొని ఉండటంతో సింగరేణి రెవిన్యూ లో కల ఈ భూమిని ఫారెస్ట్ శాఖ కారేపల్లి వారికి బదలా ఇస్తున్నామని తాసిల్దార్ తెలియజేశారు.రెవెన్యూ శాఖ సిబ్బంది అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 300 కోట్లు విలువైన నిడమనూరు ఖాజీ మన్యం వక్ఫ్ ఆస్తులను కాపాడండి

## ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా కు అల్తాఫ్ బాబా వినతి



విజయవాడ: ఈరోజు ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా అక్రమార్కుల చెరలో ఉన్న విలువైన వక్ఫ్ ఆస్తులను కాపాడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ భాషకు వినతిపత్రం సమర్పించారు అల్తాఫ్ బాబా. ప్రస్తుతం రాష్ట్ర లో ఆక్రమణ మరియు దుర్వినియోగం అవుతున్న వక్ఫ్ భూములు, అదేవిధంగా బెదిరింపులను ఎదుర్కొంటున్న పౌరుడిగా,ఈ విలువైన వారసత్వాన్ని రక్షించడానికి తక్షణ చర్య తీసుకోవాలని కోరారు.ముస్లిమ్ సమాజం అపారమైన చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. తరతరాలుగా దాని పరిరక్షణ మరియు సంఘం ప్రయోజనం కోసం వక్ఫ్ బోర్డుకు అవ్పగించబడింది.కానీ దురదృష్టవశాత్తు, ఇటీవలి పరిణామాలు దాని భవిష్యత్తు గురించి తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తాయి.ఖాజీ సర్వీస్, ఇనాం భూములు అయినటువంటి నిడమనూరు,విజయవాడ సర్వే నెం. 201 నుండి 203/2 వరకు 39.16 సెంట్ల వరకు ఆక్రమణ చర్ల ఉన్నాయని తెలిపారు.వక్ఫ్ బోర్డు అక్రమంగా విక్రయించిన ఈ ఆస్తి 20 ఏళ్లుగా కోర్టులో ఉంది.ప్రస్తుత ఆస్తి విలువ ఎకరానికి దాదాపు 8 కోట్లు అంటే రూ. 300 కోట్లను వక్ఫ్ బోర్డు అతి తక్కువ మొత్తానికి రూ. ఎకరాకు 6 లక్షలు. చొప్పున ,39.16 ఏకరాలకు గాను,2 కోట్ల 40 లక్షల రూపాయలు తీసుకొని,, వక్ఫ్ బోర్డులో కొంతమంది గజ దొంగల ముఠా ఆనాటి నుంచి ఈనాటి వరకు సహకరిస్తూ ,,పరోక్షంగా వారి స్వలాభం కోసం వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేస్తున్నారు. ఉన్నత న్యాయస్థానం హైకోర్టు 2006లో వక్ఫ్ బోర్డు అధికారులకు రెండు కోట్ల నలభై లక్షల రూపాయలు తిరిగి ఇచ్చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ,,కావాలని కాలయాపన చేసి ,,కొంతమంది అధికారులు అక్రమణ దారులకు నేటికి సహకరించడం,, కొన్ని అనుమానాలకు తావిస్తుంది. తద్వారా విలువైన ఆస్తి కోల్పోయే ప్రమాదం ఉంది. సంబంధిత అంశంపై ఈనెల 26వ తారీకు ఉన్నత న్యాయస్థానంలో వాయిదాకు సీనియర్ న్యాయవాదిని నియమించి 2 కోట్ల 40 లక్షల రూపాయలు ఉన్నత న్యాయస్థానం వారి ఆదేశానుసారం తీసుకున్న డబ్బులు తిరిగి వారికి ఇచ్చి,, సుమారు 300 కోట్ల రూపాయల విలువైన ఆస్తిని కాపాడాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రూహుల్లా. వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ కాజా గవర్నమెంట్ ఖాజీ హబీబుల్లా హుసేని. నూర్ బాబా అప్పుమల్ పీరా పాల్గొన్నారు

# జగ్గయ్యపేట పట్టణంలో గత 12 రోజులుగా దీక్ష శిబిరం




ఈరోజు ప్రతినిధి: నారా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు మరియు అరెస్టులకు నిరసనగా జగ్గయ్యపేట పట్టణంలో గత 12 రోజులుగా దీక్ష శిబిరంలో జరుగుతున్నటువంటి నిరాహార దీక్షకు సంఘీభావంగా ఈరోజు జగ్గయ్యపేట మండలం పోచంపల్లి, ధర్మవరప్పాడు తండా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నిరాహార దీక్షలో కూర్చున్నారు. దీక్షలో కూర్చున్న వారు రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కు కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి,తెల్లూరి వెంకటకృష్ణారెడ్డి, సింగారెడ్డి కృష్ణారెడ్డి, తేలూరి మునియ్య, ముల్లంగి మల్లారెడ్డి, యల్లంపల్లి రవి, యల్లంపల్లి చిన్న వీర రాఘవయ్య, మందడపు నరేష్, ఉప్పే వీరాంజనేయులు, గోళ్ళ నాగరాజు, గోళ్ళ అచ్చయ్య, గోళ్ళ వీరాంజనేయులు, యిలగాల కొండ, పరిటాల గోవిందు, గణపారపు కొండ, గణపారపు శ్రీను, గాలం నరసింహారావు, పోతన బోయిన నరసింహారావు, పోతన బోయిన హనుమయ్య, పోతన బోయిన శ్రీను, గుత్తికొండ శౌరి, గుత్తికొండ రామారావు, గుత్తికొండ క్రీస్తు రాజు, అరికట్ల ముత్తయ్య, పులగం కోటయ్య, రాయపాటి గోపి, రాయపాటి రాంబాబు, రాయపాటి చిన్న గోపి, రాయపాటి బాలయేసు, పాతూరి వెంకట్రావు, పాతూరి వెంకటేష్, మందా చిట్టి బాబు మరియు ధర్మవరప్పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నూనావతు నారాయణ, భూక్య శ్రీను, భూక్య బుజ్జిగా, ఇస్లావత్ జ్వాలా, నూనావత్ భగవాన్ నాయక్, బాణావత్ చంద్రరావు, భూక్య పరుశురాం, భూక్య బోజ్యా, బాణావత్ రామచంద్రనాయక్, పి అశోక్, గుగులోతు చిన్న హుస్సేన్, భూక్యా నాగరాజు దీక్షలో కూర్చున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు దీక్షలో కూర్చున్న వారికి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ నెట్టెం రఘురాం నిమ్మరసం అందజేసి దీక్షను విరమింప చేశారు. ఈ దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావంగా శ్రీరాం చిన్నబాబు గారు, మేక వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, ఎలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, యానాల గోపీచంద్, కంచేటి గీతారాణి, ఆచంట సతీష్, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు, బొందిలి బాలాజీ సింగ్, గుత్తా పార్థసారథి, బండ్ల జ్ఞాన్ ప్రకాష్, అత్తులూరి కృష్ణ, గంగవరపు వెంకటేశ్వరరావు, గింజుపల్లి సుబ్బారావు, నలజాల రామకృష్ణ, కళ్యాణం రామారావు, సుంకర వెంకటేశ్వర చారి, కుంభ కోటి, షేక్ మౌలాలి, తదితరులు పాల్గొన్నారు

# సముద్ర తీరంలో భక్తులపై చేప దాడి.. భయంతో పరుగులు తీసిన జనాలు..

గూడూరు : ఈరోజు ప్రతినిధి: వినాయకుడి నిమజ్జనాలు మొదలయ్యాయి. చాలా మంది భక్తులు గణపయ్యను మూడు రోజుల తరువాత గంగమ్మ ఒడికి చేరుస్తున్నారు. బొజ్జ గణపయ్యకు ఎంత ఘనంగా స్వాగతం పలికారో.. అంతే ఘనంగా వీడ్కోలు కూడా పలుకుతున్నారు. ఆట పాటలు కోలాటలతో సంతోసంగా స్వామిని గంగమ్మ ఒడికి చేరుస్తున్నారు. అయితే, విశాఖలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఊహించని ఘటన చోటు చేసుకుంది. సముద్ర తీరంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తుండగా.. ఒక్కసారిగా భారీ చేప తీరానికి వచ్చింది. భక్తులపై దాడికి పాల్పడింది. చేప దాడిలో దాదాపు 14 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో భక్తులు చెల్లా చెదురుగా పరుగులు తీశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.తిరుపతి జిల్లా గూడూరు పరిసర ప్రాంతాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వాడవాడలా గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ కమిటీలు మూడు, నాలుగు, ఐదో రోజుల్లో నిమజ్జనాలు జరుపుతున్నారు. ఈ ప్రాంతాల్లో ఎక్కువ మంది నిమజ్జన కార్యక్రమాలు సముద్ర తీరంలో జరుపుతుంటారు. ఎప్పటి లాగానే గ్రామస్తులు తిరుపతి జిల్లా తూపిల్ల పాలెం బీచ్ కు గణేష్ విగ్రహాలతో భారీ ర్యాలీగా వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో చిట్టమూరుకి చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు సముద్ర తీరానికి చేరుకున్నారు. నిమజ్జనానికి ముందుగా తీరం వద్ద ప్రత్యేక పూజలు చేపడుతున్నారు.. అప్పటికే అక్కడ నిమజ్జనం కోసం వచ్చిన మరో కమిటీకి చెందిన కమిటీ సభ్యులు, భక్తులు గణేష్ ఉత్సవ మూర్తిని సముద్రంలో నిమజ్జనం చేసేందుకు నీళ్లలోకి దిగారు. కాళ్లపై ఏదో తచ్చాడుతున్నట్లు గమనించారు. సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన వస్తువులు అనుకున్నారు. ఇంకాస్త లోతుల్లోకి వెళ్లారు.. అంతే ఏదో తమను గాయపరుస్తున్నట్లు గుర్తించారు. నిముషాల్లోని ఒక్కసారిగా 14 మందిపై దాడి జరిగింది. తీరం వద్ద ఉన్న కొందరు భక్తులు చేప దాడి చేసినట్లు గుర్తించి చెప్పేవరకు తెలియలేదు. దాడి చేసిన చేప ఎంటనేది ఎవరూ చెప్పలేకపోతున్నారు. కొందరు మాత్రం భారీ సైజులో ఉన్న చేప అంటున్నారు. మరికొందరు టేకు చేపగా చెబుతుండగా.. ఇంకొందరు బ్లూ స్ప్రింగ్ ఫిష్ అంటున్నారు. గాయపడ్డ వారికి స్థానిక వైద్యులు చికిత్స చేశారు. మత్స్యశాఖ అధికారులు వాస్తవాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఈ ప్రాంతంలో చేపల దాడి జరగడం మాత్రం కలకలం రేపింది. దీంతో మిగిలిన వారు నిమజ్జనం కోసం అక్కడకు వెళ్ళడానికి భయపడుతున్నారు. శుక్రవారం జరగాల్సిన నిమజ్జనాలు మరో చోట జరపాలని భావిస్తున్నారు.

# గణేష్ నవరాత్రుల ఉత్సవముల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం



ఖమ్మం సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: విజయనగర్ కాలనీ - 2 లో ఉన్న శ్రీ షిరిడి బాబా మందిరంలో గణేష్ నవరాత్రుల ఉత్సవముల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం వైభవో పేతంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సుమారుగా 2500 మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలోస్థానిక 56వ డివిజన్ కార్పొరేటర్ పైడపల్లి రోహిణి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్ , ఆలయ చైర్మన్ ఫణిభట్ల రాజలింగయ్య (సిద్ధాంతి ) , జనరల్ సెక్రటరి పెంట్యాల వెంకటనర్సయ్య , వైస్ చైర్మన్ బుద్ధా రామకృష్ణ , జాయింట్ సెక్రటరి చంద్ర వీరభద్రరావు , ట్రెజరర్ కవులూరి అప్పారావు , సభ్యులు మండెపూడి కృష్ణయ్య , దొడ్డా నరసింహారావు , భూక్యా భిక్షపతి , ఆలయ పూజారి కాశీ విశ్వనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న అల్పపీడనం..రెండ్రోజులు వర్షాలు



డిల్లీ సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: వాయవ్య బంగాళా ఖాతంలో పశ్చిమ బెంగాల్, ఒడిశా తీరాలకు ఆనుకుని ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది దీనికి అనుబంధంగా సముద్ర మట్టానిక7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది.అల్పపీడనం రానున్న 24 గంటల్లో ఛత్తీస్‌గఢ్ వైపు పయనిస్తుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) బుధవారం నివేదికలో తెలిపింది.మరోవైపు రుతుపవన ద్రోణి రాజస్తాన్‌లోని జైసల్మేర్ నుంచి అల్పపీడన ప్రాంతం వరకు కొనసాగుతోంది. మరోవైపు రాష్ట్రం మీదుగా పశ్చిమ, వాయవ్య గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రానున్న రెండు రోజులు ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రల్లో అనేక చోట్ల, రాయలసీమలో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.

# 104 ప్యాకేజ్ కింద ఉన్నటువంటి మూడో డిస్ట్రిబ్యూటర్ ఛానల్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి



జోగులాంబ గద్వాల సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: దరూర్ మండలందరూర్ మం డలం లోని 104 ప్యాకేజ్ కింద ఉన్నటువంటి కాపులకుంట్ల సమీపం లోని మూడవ డిస్ట్రిబ్యూటర్ ఛానల్ దగ్గర రైల్వే లైన్ దగ్గర బ్రిడ్జి లేకపోవడం వల్ల చిట్ట చివరి ఆయకట్టు కు సాగునీరు అంధక నీలహళ్లి,పాతపాలెం, కొత్తపాలెం,తాండ,మీర్జాపురం అల్లపాడు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నెట్టెంపాడు ప్రాజెక్టు కింద రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే గత ప్రస్తుత పాలకులు దీనికి సమాధానం చెప్పాలని అన్నారు.ఇక్కడి ఆరు గ్రామాల రైతులు సొంతంగా డబ్బులు చందాలు వేసుకొని మరీ ఈ బ్రిడ్జి పైనుండి పైపును ఏర్పాటు చేసుకొన్న కూడా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి నిర్మాణం లేకపోవడం వల్ల పైపుకు సరిపడా తక్కువ నీళ్లు వదులుతున్నారని కావున పాలకులు,అధికారులు స్పందించి ఈ కాల్వ బ్రిడ్జి నిర్మిస్తే గనక ఆరు గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందని, వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి రైతులకు న్యాయం చేయాలని లేకపోతే నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు అయా గ్రామాల రైతులైనటువంటి బట్టు రంగ స్వామి,సుభాష్,హుస్సేన్ సాబ్,కుర్వ నాగప్ప,కుర్వ ఆంజనేయులు,రఫి, తిప్పన్న,బోగని వీరప్ప,బుప హన్మంతు,పల్లన్న తదితరులతో పాటు.నడిగడ్డ హాక్కుల పోరాట సమితి నాయకులు లవన్న, విష్ణు,ప్రేమ్ రాజ్,లక్ష్మన్న, రంగస్వామి,వెంకట్ రాములు, గోపాల్, అంజి,భూపతి,సర్వేశ్, దస్తగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షాగ్రహం...



ఈరోజు ప్రతినిధి: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ నేతలు చేపట్టిన ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ కేంద్రంలో రిలే దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. 'బాబుతో నేను' ప్లకార్డులను చేతబట్టి తమ అధినేతకు మద్దతుగా నిలిచారు. ప్రభుత్వ అరాచక తీరును తీవ్రంగా ఎండగట్టారు. దీక్షా శిబిరాన్ని తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు సందర్శించారు. దోమల మధ్యలో ఉద్దేశ్య పూర్వకంగా జైల్లో చంద్రబాబు ను సైకో ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందిఅర్ధ రాత్రులు కరెంటు తీసి చంద్రబాబు ఆరోగ్యం దెబ్బతిసే విధంగా కుట్రలు కుతంత్రాలు చేయడం దుర్మార్గమైన చర్యవిజయసాయి రెడ్డి కి వయస్సు పెరిగింది కాని బుద్ధి పెరగలేదుసభ ప్రారంభమైన గంటకే స్పీకర్ కు అసహనం రావడం విడ్డురంఇరిగేషన్ మంత్రి తన శాఖ గురించి తప్ప అన్ని విషయాలపై మాట్లాడతాడుబాధ్యత గల పదవిలో ఉన్న స్పీకర్ యూస్ లెస్ ఫెలో అని మాట్లాడటం దారుణంపట్టిసీమ దండగ అని కారు కూతలు, పిచ్చి కూతలు కూసిన వారు ముక్కును నేలకు రాయండి. ఆరు నెలల్లో చేతనైతే పరిపాలన చేయండి, లేకపోతే తప్పుకోండి.వైసీపీ ప్రభుత్వం 151 అడుగుల గొయ్యిని తీసుకుంది151 అడుగుల గోతిలో వైసీపీ ప్రభుత్వం ను ప్రజలు పూడ్చి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారుఆరు నెలల్లో ఇంటికి పోయేందుకు సిద్ధం కండి.తప్పుడు కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతాడు సైకో ముఖ్యమంత్రిసన్నాసులారా ఎం పిచ్చి పనులు రా. పే టియం బ్యాచ్‌మేము ఎక్కడికి పోలేదురా మైలవరం లోనే ఉన్నాం.మేము అమెరికా పోయాము, లండన్ పోయారని డబ్బులు ఇచ్చి తప్పుడు పోస్టు పెట్టిస్తాడు సజ్జల భార్గవ్ రెడ్డిసోషల్ మీడియా లో బురద చల్లే తప్పుడు కార్యక్రమాలు కట్టుబెట్టాలిబాబాయ్ కేసులో ముద్దాయి అవినాష్ రెడ్డి ని నెత్తిన పెట్టుకొని జగన్ రెడ్డి ఊరేగుతున్నాడు. జగన్ పని, వైసీపీ ప్రభుత్వం పని అయిపోయింది


# ప్రజలందరి సమిష్టి బాధ్యతతో స్వచ్ఛ విజయవాడ



ఈరోజు ప్రతినిధి: విజయవాడను స్వచ్ఛ నగరంగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ అడుగులు ముందుకు వేయాలని 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహినా సుల్తానా హాఫీజుల్లా పిలుపునిచ్చారు. విజయవాడను చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తలపెట్టిన స్వచ్ఛ హి ర్యాలీ గురువారం 58,59 డివిజన్ ల పరిధిలోని అజిత్ సింగ్ నగర్ యార్డ్ రోడ్డులో జరిగింది. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజతో కలసి 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహినా సుల్తానా హాఫీజుల్లా ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి మానవహారంగా నిలబడి, పరిశరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ రోడ్డు శుభ్రం చేసి, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ రామ కోటేశ్వరరావు , శానిటరీ ఇన్ స్పెక్టర్, సచివాలయల శానిటరీ సెక్రటరీ లు , ఎంకే బేగ్ నగరపాలక సంస్థ పాఠశాల, వివేకానంద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బెస్ట్ కమిషనర్ గా విజయవాడ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోతారు సార్...

## మునిసిపల్ కమీషనర్‌నిసత్కరించిన 59వ డివిజన్ కార్పోరేటర్ ఎండీ షాహినా సుల్తానా హాఫీజుల్లా



ఈరోజు ప్రతినిధి: విజయవాడ నగరంలోని మూడు ప్రధాన కాలువలను ఆధునికరించారు....నగర శివారు ప్రాంతం అజిత్ సింగ్ నగర్ పరిసర ప్రాంత ప్రజలకు దీర్ఘకాలిక సమస్యగా ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ ను ఉద్యానవనంలా, నందనవనాన్ని తలపించే విధంగా చక్కదిద్దారు...స్వచ్ఛ సర్వేక్షన్ లో పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నారు...అనుక్షణం నగరాభివృద్ధి కోసం పరితపిస్తున్న మీరు విజయవాడ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ..అభినందనలు తెలియజేస్తూ 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహినా సుల్తానా హాఫీజుల్లా గురువారం మునిసిపల్ కమీషనర్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్ గారిని సత్కరించారు.డివిజన్ సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లేందుకుకమిషనర్ చాంబర్లో సమావేశమైన కార్పొరేటర్ ముందుగా నగర అభి వృద్ధికి ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్న మున్సిపల్ కమిషనర్ గారిని అభినందించారు.అనంతరం సాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.

# పాలేరులో తుమ్మల.. కొత్తగూడెంలో పొంగులేటి



ఈరోజు ప్రతినిధి: కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులపై ఉత్కం నెలకొంది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ పార్టీ తొలి జాబితాను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్తగూడెం నియోజకవర్గం నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాలేరు నియోజకవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు అని మధిర, భద్రాచలం సిట్టింగ్ అభ్యర్థులకు టికెట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. మిగిలిన 6 నియోజకవర్గాల అభ్యర్థులను తదుపరి జాబితాలో ప్రకటిస్తారని తెలిసింది.

ఈరోజు

సంపాదకీయం

శుక్రవారం 22, సెప్టెంబరు 2023

## గురజాడ బతికేడు మూడు యాభైలు!

'...రెయిలు పడీవరకు ఎప్పుడు పడునని ఆసక్తితో యెదురు చూచు చుంటిమి. గాని రెయిలు పడ్డ తర్వాత కూడా గొణుగుడునకు కావలసినన్ని అవకాశములు రెయిల్వేవారు కల్పించినారు. ఊళ్ల దగ్గర స్టేషనులుంటే ఉపద్రవము వస్తుందని కాబోలు యోచించి కాళ్లకు కసరత్తు కలిగి పురజనులు దృఢముగా వుండగలుగుటకు ఊళ్లకు కడుదూరముగా స్టేషనులు వుంచినారు. కొన్ని చోట్ల తుని తగవులు కూడా చేయుచు వచ్చిరి. అలమండ స్టేషను ఊరికి రమారమీ రెండు మైళ్ల దూరము, సింహాచల స్టేషను వూరికి మూడుమైళ్లు, వాల్తేరు స్టేషను త్రిశంకు స్వర్గమువలె వాల్తేరుకు విశాఖపట్నముకు అంటివుండక రెంటికీ యెడమగా వున్నది. విజయనగరం నుంచి అనకాపల్లి వెళ్లగోరువారు అసావాదిత్యో బ్రహ్మ అని అనకాపల్లి త్రోవ వదిలి వాల్తేరు స్టేషను యాత్ర చేసి వొకగంట ఆ స్థలమును సేవించి, తిరిగి వదలిపెట్టి అనకాపల్లి త్రోవవరకు వెనుకకు త్రొక్కి అక్కడనుండి అనకాపల్లి వెళ్లేసరికి మధ్యాహ్నముకాగా ఆ యెండలో వూరికి అద్దెబళ్లకుగాను బండివారలతో అద్దెనుగురించి పోరాడి, వూరుచేరి మూడుఝాములలోగా యిన్ని మెతుకులు కడుపులో వేసుకొన్న యెడల కృతార్థులని యోచించతగును...' గురజాడ అప్పారావుగారు 1893 డిసెంబరు 10వ తేదీన విజయనగరంలో రెయిలు ప్రయాణం చేసిన సందర్భంగా రాసుకున్న డైరీలో వాక్యాలు!మద్రాసు నుంచి విశాఖపట్నం వరకూ రైల్వే లైను 1893లో ఆరంభమయ్యింది. 1910 నాటికి అది కలకత్తా వరకూ పొడిగించారు (అప్పటికి కలకత్తా మన దేశ రాజధాని). 1892 ఆగస్టులో 'కన్యాశుల్కం' మొదటి ప్రదర్శన జరిగింది. (ఈనాడు మనకు పరిచయమయిన రెండోకూర్పు 1909లో ప్రచురణయ్యింది. 1910లో తొలి ఆధునిక కథ 'దిద్దుబాటు'ను గురజాడ రాసేరు. ఆధునికతకు రైల్వేలూ, బస్సులూ, యితర యంత్ర ప్రయాణసాధనాలూ ఉపకరిస్తాయని చెపుతారు. ఇది ఒక రకంగా నిజమేకావచ్చుగానీ, ఆ సాధనాల నిర్వాహకులూ, లేదా యజమానులూ, లేదా పాలకులూ సమాజాన్ని ఆధునికతవైపు నడిపించాలనే లక్ష్యంతో వీట్ని ప్రవేశపెట్టడంగానీ, నిర్వహించడంగానీ చేయరు! వారి నిర్వాకం ఎలా వుంటుందో రైలు వొచ్చిన తొలినాళ్లలోనే, యెక్కిన తొలి ప్రయాణంలోనే, భవిష్యత్‌ని దర్శించేడు గురజాడ. నూట ఇరవయ్యేళ్ల తర్వాత గూడా రైళ్లు, స్టేషనులు పురజనుల కాళ్లకు కసరత్తులూ, దృఢత్వమూ యిచ్చేందుకే ప్రయత్నలోపం లేకుండా కృషి చేస్తున్నాయి. నిజానికి డైరీలోని ఆ వాక్యాలు ప్రజల జీవనావసరాలపట్ల రాజ్యపు నిరాసక్తధోరణిని నిర్మొహమాటంగా, వ్యంగ్యంగా యెత్తిచూపించేవి! ఆధునిక రెయిలు ప్రయాణసాధనం వచ్చిన రోజుల్లోనే కళింగ ప్రాంతంలోని కన్యాశుల్క దురాచారమ్మీద శాసనసభల్లోనా, యితరేతర వేదికల్లోనా చర్చజరుగుతోంది. కానీ చర్చల సారాంశాలు సాధారణ ప్రజానీకాన్ని చేరడం లేదు. విజయనగరం మహారాజాగారి కోరిక మేరకు ప్రజలకు చేరేవిధంగా కన్యాశుల్కం దురాచారాన్ని దుయ్యబడుతూ నాటకం రాయదలచి, గురజాడ రాసేరు. ఆ నాటకాన్ని మొదటి రెయిలు కంటే ముందే 1892లో జగన్నాథ విలాసినీసభ వారు ప్రదర్శించేరు. రెయిలు మన కళింగం దాటి కలకత్తాకు పొడిగించిన యేడాది 1910లో గురజాడ 'దిద్దుబాటు'కథ రాసేరు. ఈ రెండు తేదీలూ, గురజాడ రచనలూ కలిపి యెందుకు రాస్తున్నానంటే – ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన ఆధునిక ఉత్పత్తి సాధనాలూ, ఉత్పత్తి విధానాలూ, మార్కెట్టూ, వాటి ప్రభావమూ, అప్పటికి మన ప్రాంత స్థితిగతులను గుర్తు చేసుకుంటూ, ఆ వెలుగులో గురజాడ రచనలను పరిశీలించి, ఆయనను ఎలా అర్థం చేసుకోవాలో, ఆయన నుంచి యేమి స్వీకరించాలో బోధపరచుకోడానికి ఉపకరిస్తుందని!తాను ఎక్కిన రైలు తీరుతెన్నుల్ని విమర్శించిన గురజాడ– బహుశా రచయితకు సమాజాన్ని దిద్దుబాటు చేసే లక్ష్యం వుండి తీరాలనుకున్నాడేమో, అందుకే తన రచనలన్నీ సామాజిక స్థితిగతులమీదా, సమాజంలో జరుగుతోన్న అక్రమాలమీద, అమానుషాలమీదా విమర్శా, విసుర్లూ, వ్యంగ్యాస్త్రాలుగా ప్రయోగిస్తూ, కొన్నిచోట్ల మన కంటికి ఆననంత సుదూర మానవ సుందర స్వప్నాన్ని మన కళ్లకు చూపిస్తూ, మనం నిర్మించుకోగలిగే స్వర్గాన్ని గొప్ప విశ్వాసంతో బోధిస్తాడు! అది 'కన్యాశుల్కం' నాటకం కావచ్చు, 'దిద్దుబాటు' కథ కావచ్చు, 'సంస్కర్తహృదయం' కథ కావచ్చు, 'దేశభక్తి' గీతం కావచ్చు, 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ' కావచ్చు, కొసకి 'కొండుభట్టీయం' కావచ్చు... గురజాడ లక్ష్యం మనుషుల్ని మంచివైపు నడిపించడం. అందరూ మంచిగా వుంటే అందరికీ మంచి జరుగుతుందన్న శుద్ధ ఆదర్శవాదం కావచ్చేగానీ, గురజాడ ఆకాంక్ష అది! స్త్రీ పురుషులు సమానమనీ, యిద్దరూ ఒక స్వర్గాన్ని నిర్మించుకోవాలనీ తొలిసారి ప్రేమ అనే భావనను సాహిత్యంలోకి తీసుకువచ్చేడు. మగడు వేల్పను పాత మాట... అన్నాడు. ఈ భావనతో కవితలే గాక 'దిద్దుబాటు', 'మెటిల్డా' కథలు రాసేడు. ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చునన్నాడు. అలాగే అప్పటికే చరిత్రలో జరిగిన మత కల్లోలాలల్లో జరిగిన హింసను చూసి, మతాన్ని ఈసడించేడు. మతములన్నియు మాసిపోవును, జ్ఞానమొక్కటి నిలిచి వెలుగునన్నాడు. 'పెద్దమసీదు', 'దేవుళ్లారా మీ పేరేమిటి' అన్న కథలు రాసేడు. అప్పటి సంస్కర్తల బోలుతనాన్ని ఎండగట్టే 'సంస్కర్తహృదయం' కథ ఇంగ్లీషులో రాసేడు (అవసరాల సూర్యారావు తెలుగులో అనువదించేరు). ఇలా కథ, కవిత, నాటకం, వ్యాసం యేది రాసినా సమాజాన్ని దిద్దుబాటు చేసే కర్తవ్యనిర్వహణగా గురజాడ రాసేరు. వారి రచనలెంత గొప్పవో, యిప్పటికీ వాటి రెలవెన్సు కోల్పోకపోవడమే ఉదాహరణ! దేశభక్తి గీతం నిజానికి యీ భూమ్మీది యే దేశానికయినా ఒప్పే జాతీయ గీతం! అది 1910లో రాసేరు. అప్పటికి మన దేశం యింకా ఒక దేశంగా, యిప్పుడున్న భౌగోళిక రూపంలో లేదు. రాజులూ, నవాబులూ, ఆంగ్లేయులూ పాలిస్తున్నారు. ఇంకోవేపు ఆంగ్లపాలన తొలగాలన్న ఆందోళనలు నడుస్తున్నవి. స్వాతంత్ర్యం సిద్ధిస్తే, ఒక దేశంగా మన దేశం రూపొందితే యెలా వుండాలి, ప్రజలెలా వుండాలి, పాలకులెలా వుండాలి, దేశమేరీతి ముందుకుపోవాలి అన్న ప్రణాళికను ఆ గీత రూపంలో అందించేరు. కనుకనే వందేళ్లకు ఒక టాగూరు జన్మిస్తారేమోగానీ, వెయ్యేళ్లకు ఒక గురజాడ జన్మించడం కష్టమన్నారు విమర్శకులు! దురదృష్టవశాత్తూ అధినాయకులను భాగ్యవిధాతలుగా కొలిచే గీతం మన జాతీయగీతమయ్యింది (రాసిన రచయితే ఆ గీతం పట్ల అసంతృప్తిని వెళ్లగక్కినా). గురజాడ తెలుగులో రాయడం ఆయన దురదృష్టం, తెలుగువారి అదృష్టం! అసలు రచన ఆరంభం ఇంగ్లీషులోనే చేసేరు, సారంగధరను ఇంగ్లీషులో రాసేరు!కథ, కవిత, గీతాలేగాక గురజాడ రాసిన వ్యాసాలు ఎన్నో ఉన్నాయి. మాటామంతీ శీర్షికన, గ్రామ్యశబ్ధ విచారణము గురించి నాలుగూ వ్యాసాలు, ఆంధ్రకవితాపిత శీర్షికన నాలుగు వ్యాసాలు, బంకించంద్రుని నవల మీద సమీక్ష, ఇద్దరు రాజులు శీర్షికన రవీంద్రనాథ్ టాగూర్ గురించీ వ్యాసం, ఇంకా వంగీయసాహిత్య పరిషత్తు గురించీ, కన్నడ వ్యాకరణము గురించీ వ్యాసాలు రాసేరు. ఆంగ్లేయుల సాహిత్యం గురించీ, అక్కడి విమర్శనా రంగపు వైభవం గురించీ రాసేరు. ఈ రచనల కారణంగా అప్పటి పండితులు, గ్రాంథిక భాషావాదులు గురజాడను అనేక రకాలుగా విమర్శచేసేవారు. గురజాడ వాటన్నిటినీ సవివరంగా ప్రతిస్పందించి పూర్వపక్షం చేసేరు.


# కన్నడ మంత్రం కేసీఆర్‌పై పనిచేస్తుందా?




కనిపించేవీ అనిపించేవీ నిజం కానక్కరలేదు. తెలుగు అక్షరాలు, కన్నడ అక్షరాలు చూస్తే, దాదాపుగా ఒకటే అనిపిస్తాయి, వింటుంటే కూడా నిన్నమొన్న విడిపోయిన భాషలేవో అనిపిస్తాయి. కానీ, కాదు. లిపి చుట్టరికం ఉన్నది కానీ, భాషలో మాత్రం తమిళకన్నడాలే దగ్గరి బంధువులు. చరిత్ర మొదలయినప్పటి నుంచి దక్షిణ భారతదేశంలోని అన్నిప్రాంతాలు, అందరు మనుషులూ ఒకరితో ఒకరు దగ్గరగా మెలుగుతూ వచ్చినా కొన్నివిషయాల్లో చీలిపోక తప్పలేదు, కొన్ని పోలికలు మిగుల్చుకోకా తప్పలేదు.భౌగోళికంగా కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నిర్వచనంలో దక్షిణాది రాష్ట్రమే అవుతుంది కానీ, అవశేష ఆంధ్రప్రదేశ్ అయినంతగా తెలంగాణ దక్షిణ రాష్ట్రం అవుతుందా? నర్మదా తుంగభద్రనదుల మధ్య ప్రాంతాన్ని దక్కన్ పేరుతో పిలిచి, ఒక కొత్త భౌగోళిక విభజనను మధ్య యుగాల రాజ్యస్థాపకులు వాడుకలోకి తెచ్చారు. కాకతీయుల ముందటి తెలంగాణ చరిత్రను చూస్తే, కనీసం ఉత్తర తెలంగాణ రాజకీయంగా మధ్యభారత రాజ్యాలలో భాగంగా ఉన్నది. ఉత్తరదక్షిణాల మధ్య ఉనికి తెలంగాణకు కొన్ని ప్రత్యేక లక్షణాలను అందించింది. చాళుక్యుల పాలన నుంచి బహమనీలు నిజాముల దాకా సహజీవనం చేసినందున కళ్యాణ కర్ణాటకకు తెలంగాణకు కొంత ఉమ్మడితనం ఉన్నమాట నిజం. ఎవరి భాష వారికి ప్రత్యేకంగా రూపొందినట్టే, ఎవరి సంస్కృతివారికి, ఎవరి ప్రాధాన్యాలు వారికి, ఎవరి చరిత్ర వారికి ఏర్పడ్డాయి.కొత్తగా రంగం మీదకు వచ్చి ఎన్నికల రాజకీయాలను కేవలం అంకగణితంగాను, ప్రజలను ప్రలోభపరిచే ఉచితపథకాల రచనగానూ మార్చివేసిన వ్యూహ కర్తలు, సమాజాల మధ్య, రాష్ట్రాల మధ్య ఉన్న విభిన్నతను, వైవిధ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారా? పిడుక్కీ బియ్యానికీ ఒకే మంత్రం వేస్తే ఫలితాలు వస్తాయా? కన్నడ ఫార్ములానే తెలంగాణ ఎన్నికలకు అమలుచేయాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకత్వం నిర్దిష్టతలను విస్మరిస్తోందా? ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌కు రెండు హైకమాండ్స్ ఉన్నాయని, ఢిల్లీతో పాటు బెంగుళూరు కూడా తోడయిందని ప్రత్యర్థులు వెక్కిరింపులు విసురుతున్నారు కూడా!చాలా కష్టకాలంలో ఉన్నప్పుడు, కారుచీకటిలో కాంతి రేఖ లాగా అందిన విజయానికి ఎక్కువ విలువ ఉండే మాట నిజం. తరువాతి విజయాలకు ఆ తొలివిజయం కేవలం ప్రేరణనే కాదు, అనేకరకాల పెట్టుబడిని కూడా అందించవలసి ఉంటుంది. 2004తరువాత కేంద్రంలో కూడా అధికారంలోకి వచ్చినప్పటికీ, అనేక రాష్ట్రాలను గెలుచుకోవడానికి అవసరమైన అర్థబలాన్ని కాంగ్రెస్‌కు రాజశేఖరరెడ్డి సమకూర్చవలసి వచ్చింది. అట్లాగే, ఇప్పుడు కర్ణాటక మీద కాంగ్రెస్ పార్టీ అధికంగా ఆధారపడుతోంది. రాజస్థాన్‌లో మళ్లీ గెలవాలన్నా, మధ్యప్రదేశ్‌లో విజయం పొందాలన్నా కొత్త వ్యూహాలు ఇప్పుడు అవసరమే. కర్ణాటక విజయం నుంచి గ్రహించే పాఠాలు కొత్తవిజయాలకు అవసరమవుతాయని అనుకోవడంలో తప్పు లేదు. కొన్ని స్థూల, సాధారణ విజయాంశాలను స్వీకరించి, అన్నిరాష్ట్రాలకు అన్వయించవచ్చు. అదే సమయంలో ఆయా రాష్ట్రాల ప్రత్యేకపరిస్థితులకు తగ్గట్టు వ్యూహరచన చేయవలసి ఉంటుంది. పదిహేనేళ్ల కిందట ప్రయోగాత్మక ప్రతిపాదనగా ఉండిన నగదుబదిలీ పథకాలు ఇప్పుడు విశ్వరూపం ధరించాయి. దీర్ఘకాలిక అవసరాల కోసం, మౌలిక పెట్టుబడులకు ఒక్కపైసా మిగలకుండా, మొత్తం బడ్జెట్‌ను పంపకాలకు కేటాయించడం నేటి ధోరణి. అధికారానికి మొహం వాచి ఉన్నవారు, గెలుపు ప్రాణావసరం అయినవారు నగదు బదిలీ పథకాలను విస్తృతంగా వాగ్దానం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితికూడా అట్లాగే ఉన్నది కనుక, సరికొత్త సంక్షేమ పథకాల మీద దృష్టి పెట్టడం సహజం. కానీ, కర్ణాటకలో సంక్షేమ వాగ్దానాల ఆధారంగా మాత్రమే విజయం సిద్ధించిందా? కర్ణాటక విజయానికి దోహదం చేసిన ముఖ్యాంశాలలో అవి కూడా ఉండవచ్చును కానీ, బీజేపీని ఓడించిన ఇతర అంశాలేమిటి? అన్న పరిగణన కూడా అవసరం.కర్ణాటకలో అయిదువరాలు ఇస్తే, ఇక్కడ ఆరు వరాలు కాంగ్రెస్ అధినాయకత్వం ప్రకటించింది. స్త్రీలకు ఉచిత బస్సుప్రయాణం, నెలనెలా భృతి, ఉద్యోగార్థులకు సాయం, ఉచిత గృహవిద్యుత్ వంటివి రెండుచోట్లా ఉమ్మడిగా ఉన్నాయి. స్త్రీలకు ఉచిత ప్రయాణం ఢిల్లీలో ఆప్‌తో మొదలై తమిళనాడు మీదుగా కర్ణాటకకు చేరిన సంక్షేమ ప్రతిపాదన. కూలీలు, కౌలుదారులతో సహా రైతాంగానికి పెట్టుబడి సాయం, ఇళ్లు కట్టుకోవడానికి డబ్బు వంటివి ఇప్పటికే కేసీఆర్ అమలు చేస్తున్నవాటికి అదనపు మెరుగులు ఇవ్వడమే. రైతాంగాన్ని, మహిళలను కాంగ్రెస్ ఆరు వాగ్దానాలు ఆకర్షిస్తాయన్నదాంట్లో సందేహం లేదు. కేసీఆర్ కంటె నాలుగాకులు ఎక్కువ చదివినట్టున్న ఈ వ్యూహరచన బాగానే ఉన్నది. కానీ, కాంగ్రెస్ గెలుస్తుందని, హామీలు నెరవేరతాయని నమ్మకం కుదిరితేనే, ఈ హామీలు ఓట్లుగా మారకం అయ్యేది!కర్ణాటకలో మునుపు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దుష్పరిపాలనలో కూరుకుపోయింది. ప్రజల మధ్య చీలికలు తెచ్చి ద్వేషవాతావరణం నిర్మించడం ఒకవైపు, అవినీతికరమైన పాలన మరొకవైపు ప్రజలను పీడించాయి. అంతేకాదు, అక్కడ బీజేపీకి నాయకత్వ లోపం ఉండింది. అంతో ఇంతో జనాదరణ ఉన్న నాయకుడిని పక్కకు తప్పించి, బొమ్మైను ముఖ్యమంత్రి చేశారు. సామాజిక సమీకరణలను కూడా బీజేపీ సరిగ్గా లెక్కకట్టలేకపోయింది. కాంగ్రెస్ విషయంలో ఒకరి కంటె ఎక్కువ మంది నాయకులు ఉన్నప్పటికీ, వారందరూ సమర్థులే. సిద్ధరామయ్యో, శివకుమారో, ఖర్గేనో ఎవరిని సిఎం చేసినా కనీస గ్యారంటీ ఉన్న ఎంపికే అవుతుంది. తెలంగాణలో పరిస్థితి అది కాదు. కాంగ్రెస్ ఎదుర్కొనవలసింది ఒక జనాకర్షణ కలిగిన నాయకుడిని. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తిని. ఆయనతో తూగదగిన ప్రత్యర్థి కావాలి. కాంగ్రెస్‌కు తెలంగాణలో ఉన్న అతి బహుళ నాయకత్వం వల్ల భారమే తప్ప లాభం లేదు. ఇక్కడ కేసీఆర్‌తో ప్రత్యర్థిగా కాంగ్రెస్ జాతీయ నాయకత్వమే, ప్రతీకాత్మకంగా అయినా, తలపడితే తప్ప, పోటీలో ఉన్న అసమానతలకు పరిష్కారం దొరకదు. అప్రజాస్వామికత, విధాన వైకల్యం, దుష్పరిపాలన తెలంగాణలో రాజ్యం చేస్తున్నాయి, నిజమే, కానీ అవి కర్ణాటకలో మొన్నటి దాకా ఉన్న బీజేపీ పాలనతో పోల్చదగ్గంత తీవ్రంగా లేవు. అట్లాగే, కర్ణాటకలో లేని అదనపు బాధలు తెలంగాణలో కొన్ని ఉన్నాయి. వాటికి విరుగుడు ఏదో స్థానికంగానే వెదకాలి.వివిధ మతాల ప్రజల మధ్య సామరస్యం నెలకొల్పడాన్ని ఒక ఆదర్శంగా కర్ణాటక కాంగ్రెస్ ప్రచారం చేసింది. ద్వేషపు బజారులో ప్రేమ దుకాణం తెరిచానన్న రాహుల్ గాంధీ జోడో యాత్ర కూడా అందుకు తగ్గ వాతావరణాన్ని కల్పించింది. కర్ణాటక జనసమాజంలో లౌకికతత్వం దృఢంగా ఉన్న మాట నిజమే కానీ, మైనారిటీలు కాంగ్రెస్ వెనుక బలంగా సమీకృతులు కావడం అక్కడ విజయానికి ఒక ముఖ్యమైన, కీలకమయిన నేపథ్యం. తెలంగాణలో మైనారిటీలు కేసీఆర్ విషయంలో భిన్నమయిన అభిప్రాయం కలిగి ఉన్నారు. కేసీఆర్ హయాంలో సాపేక్షంగా మతసామరస్య వాతావరణం నెలకొని ఉన్నది. మైనారిటీలు మెరుగైన భద్రతతో ఉన్నారు. అదే సమయంలో మజ్లిస్‌కు, బీఆర్ఎస్‌కు బీజేపీతో రహస్య అవగాహన ఉన్నదన్న అభిప్రాయం ముస్లిమ్ మైనారిటీలలో క్రమంగా వ్యాపిస్తున్నది. మతతత్వ వాతావరణం, మైనారిటీలను ద్వితీయశ్రేణి పౌరులుగా పరిగణించడం వంటివి, జాతీయస్థాయి విధానాలకు సంబంధించినవి కాబట్టి, కేంద్రంలో బీజేపీని ఓడించగలిగే పార్టీకే ఓటు చేయాలన్న పట్టుదల వారిలో పెరుగుతున్నది. తెలంగాణలో కూడా ఆ సమీకరణ జరుగుతుందా, బీఆర్ఎస్, మజ్లిస్ స్నేహం దానికి పై ఎత్తు ఎట్లా వేస్తాయి అన్నవి ముమ్ముందు తెలుస్తుంది. రాష్ట్ర ఎన్నికలలో కూడా తన వెనుక మైనారిటీలను కూడగట్టగలిగితే ప్రగతిభవన్‌కు కాంగ్రెస్ అడుగులు చేరువ అయినట్టు. కర్ణాటక నుంచి గ్రహించవలసిన ముఖ్యమైన పాఠం ఇది. హైదరాబాద్ రాజ్యంలో భాగంగా ఉన్న ఉత్తరకర్ణాటక (కళ్యాణకర్ణాటక)లో కాంగ్రెస్‌కు మంచి ఆదరణ లభించింది కాబట్టి, తెలంగాణ అంతటా అదే ధోరణి ఉంటుందని అన్వయాలు చెబుతున్నారు. దక్షిణ తెలంగాణలో అనేక అసంతృప్తులు ఉన్నాయి కానీ, హైదరాబాద్ నగరంలోను, ఉత్తర తెలంగాణలోను కేసీఆర్‌ను ఎదుర్కొనడం ఏమంత సులభం కాదని గుర్తించాలి. క్షేత్ర స్థాయి సమస్యలను ఆధారం చేసుకుని సూక్ష్మస్థాయిలో పనిచేస్తేనే ఫలితానికి అవకాశం ఉంటుంది. వివిధ ప్రజాసంఘాలను సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో సానుకూల భావవాతావరణాన్ని కల్పించడం కర్ణాటక అనుభవంలోని మంచి పాఠం.కర్ణాటకలో ఉన్న మత విభజనను బలహీనపరచడంలో కన్నడ ఐక్యత అన్న ప్రాంతీయ, భాషా అస్తిత్వ భావన కూడా దోహదం చేసింది. ఎన్నికలకు ముందు వచ్చిన 'దహీ', 'అమూల్–, నందిని' వివాదాలు కన్నడ సమాజంలో ఏది బలమైన అస్తిత్వ ఉద్వేగమో నిరూపించాయి. ఉత్తరాది ఆర్థిక, సాంస్కృతికప్రయోజనాలకే బీజేపీ ప్రతినిధిగా వ్యవహరిస్తోందన్న అవగాహనను ఆ వివాదాలు అందించాయి.

తెలంగాణలో అటువంటి బలమైన భావోద్వేగాలు లేవు. తెలంగాణ ఉద్యమం బలంగా ఉన్న కాలంలో కూడా, కాంగ్రెస్ పార్టీ ఉద్యమ ఉద్వేగాలకు ప్రతినిధిగా లేదు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో కానీ, 2018లో ఎన్నికల నినాదాలలో కానీ తెలంగాణ వాదం అన్నది కాంగ్రెస్ నోట పలకలేదు. రాష్ట్ర విభజన మీద నరేంద్రమోదీ మళ్లీ చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ ఖండించడం, ఎన్నికల కోసమే అయినా, ఒక మార్పుగా, తెలంగాణ రాష్ట్ర ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవడంగా భావించాలి. తెలంగాణ కోసం ప్రాణాలు ఇచ్చినవారికి 250 గజాల స్థలం ఇచ్చే వాగ్దానం కూడా ఉద్యమపార్శ్వాన్ని స్పృశించిన అంశం. ఉద్యమభాష మాట్లాడడంలో కాంగ్రెస్ ఇంకా తొలిఅడుగులలోనే ఉన్నది. జాతీయపార్టీ పెట్టి తనను తానే నిరాయుధం చేసుకున్నారు కాబట్టి సరిపోయింది కానీ, కేసీఆర్ ప్రాంతీయపార్టీ నేతగానే ఉండి, ఆవేశాలను రగిలిస్తే, కాంగ్రెస్ వారు తట్టుకోగలరా? తుక్కుగూడ సభతో మంచి ప్రారంభమే జరిగింది కానీ, కాంగ్రెస్ ఇంకా చాలా అలవర్చుకోవలసి ఉంది, చాలా ఆకళింపు చేసుకోవలసి ఉంది. కన్నడ మంత్రం యథాతథంగా తెలంగాణలో పనిచేయదు. ?వృత్తి వ్యూహకర్తలతో పాటు, జనంనాడి తెలిసిన ఉద్యమనేతలను కూడా తంత్రరచనలో భాగస్వాములను చేస్తే ఉపయోగం ఉంటుంది.

## డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేసిన మంత్రి శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అధికారులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశల వారీగా డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తామని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసినట్లు ,అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ అందజేస్తామని తెలిపారు. దశల వారీగా డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తామని, రెండో విడత ఉప్పల్ నియోజకవర్గంలో 500 ఇండ్లను పంపిణీ చేసామని. ఇప్పటికే నిర్మించి ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను 10 లేదా 15 రోజులకోసారి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఆ తర్వాత గృహలక్ష్మి పథకం కింద పేదవారికి ఇంటి నిర్మాణంలో సాయం అందజేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయిస్తున్నట్లుగా చెప్పారు. రెండో విడతలో ఇండ్లు రాలేవని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. లబ్ధిదారులను సమావేశ వేదికల వద్దకు తీసుకువచ్చేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసినట్లుగా వివరించారు. డబుల్ బెడ్ రూమ్ మంజూరు పత్రాలను అందుకున్న లబ్ధిదారులకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎల్.బి నగర్ జోనల్ కమిషనర్ పంకజ, కీసర ఆర్డిఓ రాజేష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ దాస్ రెడ్డి, హౌసింగ్ డి.ఈ. గంగాధర్, ఏఈ. వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు బోంతు శ్రీదేవి , జేరిపోతుల ప్రభుదాస్ పన్నాల దేవేందర్ రెడ్డి, బాన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ ఎమ్మార్వో వెంకట్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## మాసాంతంలోగా ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 21,ఈరోజు ప్రతినిధి: మాసాంతంలోగా సి.ఎం.ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి అధికారులు, రైసిమిల్లుల యజమానులతో సి.ఎం.ఆర్. లక్ష్యాలు పూర్తి చేయడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2021-22 సీజన్కు సంబంధించి బకాయి ఉన్న సి.ఎం.ఆర్. లక్ష్యాలను ఈ నెల 30వ తేదీ లోగా పూర్తి చేయాలని తెలిపారు. 2022-23 సంవత్సరానికి సంబంధించి వానాకాలం, యాసంగి సీజన్ల ధాన్యాన్ని రైస్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా కేటాయించిన లక్ష్యాల సి.ఎం.ఆర్.ను ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. జిల్లాలోని ఆయా మిల్లులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయని వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు 2023-24 వానాకాలం సంబంధించిన ధాన్యం కేటాయింపు జరుగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ గోపాల్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు బాపూజి



సంగారెడ్డి, ఈరోజు ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సాధన, బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాంతం పోరాడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రం సంగారెడ్డి లోని ఎఫ్ఆర్ఎస్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కొత్తపల్లి శ్రీకాంత్, దిడ్డి విజయలక్ష్మి విఠల్ , వీణ శ్రీనివాస్ ,మాజీ సీడీసీ చైర్మెన్ విజేందర్ రెడ్డి , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు , కార్యదర్శి నర్సింలు, కౌన్సిలర్ లు రామప్ప ,అశ్విన్ , మల్లేశం , డా. హరికిషన్, విజయ లక్ష్మి , లక్ష్మి పద్మశాలి సంఘం నేతలు , కొండా లక్ష్మణ్ బాపూజీ అగ్రికల్చర్ యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల వైద్యుడు 'నాదెండ్ల కిషోర్ కుమార్' కన్నుమూత

### 23న సత్యనారాయణపురంలో అంత్యక్రియలు

### కిషోర్ కుమార్ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక వైద్య సేవలు





బోనకల్, సెప్టెంబర్ 21ఈరోజు ప్రతినిధి: పేద ప్రజల వైద్యుడు నాదెండ్ల కిషోర్ కుమార్ గురువారం హైదరాబాదులో అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గార్ల మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన నాదెండ్ల కిషోర్ కుమార్ (62) వైద్యం రీత్యా సుమారు 40 సంవత్సరాల క్రితం బోనకల్లు మండల కేంద్రానికి వచ్చి స్థిరపడ్డారు. బోనకల్ మండల కేంద్రంలో ఆర్ఎంపీగా తన వృత్తిని ప్రారంభించాడు. వైద్య రంగంలో ఎంతో అనుభవం గడించారు. ప్రారంభంలో చిన్న గది కిరాయికి తీసుకొని వైద్యం ప్రారంభించాడు. వైద్య రంగంలో మండల కేంద్రంతోపాటు బోనకల్లు మండలంలోని 22 గ్రామాలకు పేద ప్రజల వైద్యుడిగా పేరు గడించారు. వైద్యం కోసం వచ్చిన పేద ప్రజలు వైద్యం చేసినందుకు ఎంత ఇస్తే అంతే తీసుకునేవారు. ఇంత కావాలని డిమాండ్ చేసేవారు కాదు. దీంతో పాటు ఎవరైనా డబ్బులు తీసుకురాలేదు, లేవు అన్నా కూడా వైద్యం ఉచితంగా చేసేవారు. ఆర్థికంగా సంపాదించుకోవడానికి ఎన్నో అవకాశాలు వచ్చినా ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోలేదు. ఆ తర్వాత కుటుంబ పరంగా, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నలుగురు సంతానాన్ని పోషించుకుంటూ ఆర్థికంగా ఎన్నో ఒడిగడుగులకు గురయ్యారు. అయినా కష్టాలకు భయపడకుండా జీవితాన్ని ముందుకు సాగించారు. అతి పేదరికాన్ని అనుభవించారు. వైద్యరంగంలో రాణిస్తూనే మరోక వైపు రాజకీయ రంగంలోనూ రాణించారు. సిపిఎం, తెలుగుదేశంలో కీలకంగా వ్యవహరించారు. తన మిత్రుల సహకారంతో అతి కష్టం మీద రెండు గదులతో ఇల్లు నిర్మించుకున్నాడు. రాను రాను కుటుంబ పోషణ భారం కావడం, పిల్లలు పెద్దవారు కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో ఊహించని నిర్ణయం తీసుకొని 20 ఏళ్ల క్రితం హైదరాబాదు తన మకామును మార్చారు. హైదరాబాదులో వైద్యవృత్తిని ప్రారంభించారు. తన ఇద్దరు కుమార్తెలను, ఇద్దరు కుమారులను ఉన్నత చదువులు చదివించారు. ఆర్థికంగా పూర్తిగా ఇబ్బందులు తొలగిపోయాయి. కుటుంబంతో సంతోషంగా గడుపుతున్న సమయంలో నాదెండ్ల కిషోర్ కుమార్ భార్య అరుణకు క్యాన్సర్ వచ్చింది. హైదరాబాదులో ఎంతో ఖరీదైన, నాణ్యమైన వైద్యం చేయించారు. ఆమెను క్యాన్సర్ నుంచి కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినా చివరకు ఫలితం దక్కలేదు. భార్య క్యాన్సర్ రోగము నుంచి బయటపడలేదు. 8 మే 2013న హైదరాబాదులోని అరుణ మృతి చెందారు. ఆ రోజు నుంచి కిషోర్ కుమార్ ఒకరకంగా తీవ్ర మనోవేదన చెందుతున్నారు. అయినా ఇద్దరు కుమార్తెలకు వివాహం చేశారు. కుమారులకు వివాహం కావలసి ఉంది. పెద్ద కుమారుడు మనోజ్ కుమార్ కొన్ని సంవత్సరాల క్రితం అమెరికా వెళ్ళాడు. చిన్న కుమారుడు మనేష్ కుమార్ తండ్రి దగ్గరే ఉంటూ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కిషోర్ కుమార్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాడు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వైద్య సేవలు అందించగా ఆ వైద్య బృందంలో నాదెండ్ల కిషోర్ కుమార్ కూడా ఉన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. బోనకల్ మండలం నుంచి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి వెళ్లిన ప్రతి ఒక్కరికి దగ్గర ఉండి వైద్యులతో మాట్లాడి ఎంతోమంది నిరుపేదలకు వైద్య సహకారం అందించారు. నారా చంద్రబాబు నాయుడు నాదెండ్ల కిషోర్ కుమార్ అని పేరు పెట్టి పిలిచే స్థాయికి కిషోర్ కుమార్ ఎదిగారు. హైదరాబాదులో నివాసం ఉంటూ కూడా బోనకల్ మండల ప్రజల మీద ప్రేమతో బోనకల్ మండల కేంద్రంలో సుమారు రెండు సంవత్సరాల పాటు ప్రతినెల ఉచిత వైద్య శిబిరం తన సొంత ఖర్చులతో నిర్వహించారు. సుమారు ప్రతినెల 75 వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కుమారులు స్థిరపడటం, ఆర్థిక బాధలు తొలగిపోవడం, భార్య మృతి నుంచి కొద్దికొద్దిగా కోరుకుంటున్న సమయంలో నాదెండ్ల కిషోర్ కుమార్ ను మాయదారి మహమ్మారి క్యాన్సర్ సోకింది. దీంతో తన తండ్రిని క్యాన్సర్ భారం నుంచి కాపాడుకునేందుకు మెరుగైన వైద్యం కోసం ఇశ్రాయేల్ కూడా తీసుకెళ్లారు. అక్కడ అనేక వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం చేసేందుకు అక్కడ వైద్య బృందం సిద్ధమైంది. ఇశ్రాయేల్ వెళ్లిన తర్వాత నాదెండ్ల కిషోర్ కుమార్ క్షేమంగా ఇంటికి తిరిగి వస్తారని అందరూ భావించారు. వైద్యం కోసం రెండుసార్లు ఇజ్రాయేల్ కూడా వెళ్లారు. వైద్యం ప్రారంభించడానికి ముందుగా అక్కడ వైద్య బృందం అనేక పరీక్షల నిర్వహించింది. క్యాన్సర్ రోగం నుంచి మీరు పూర్తిగా కోలుకుంటారని అక్కడ వైద్య బృందం భరోసా కూడా ఇచ్చింది. వైద్యం అందించేందుకు వైద్య బృందం సిద్ధమవుతుండగా సుమారు నాలుగైదు నెలల క్రితం పరిస్థితి మరింత విషమించింది. దీంతో హైదరాబాదులోనే వైద్య చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించి హైదరాబాదులో కన్నుమూశారు. పెద్ద కుమారుడు మనోజ్ కుమార్ అమెరికాలో ఉండటంతో శుక్రవారం సాయంత్రం కల్లా హైదరాబాదు రానున్నారు. మృతదేహాన్ని హైదరాబాదు నుంచి గురువారం తమ స్వగ్రామమైన గార్ల మండలం సత్యనారాయణపురం తీసుకువచ్చారు. ప్రేమకు, ఆప్యాయతకు, అనురాగాలకు మారుపేరుగా నిలిచిన నాదెండ్ల కిషోర్ కుమార్ మృతి వార్త విన్న బోనకల్ మండల ప్రజలు ఒక్కసారిగా శోకసముద్రంలో మునిగిపోయారు.

23 వ తేదీన అంత్యక్రియలు: గార్ల మండలం సత్యనారాయణపురంలో ఈనెల 23 వ తేదీన నాదెండ్ల కిషోర్ కుమార్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుమారులు నాదెండ్ల మనోజ్ కుమార్, నాదెండ్ల మనేష్ కుమార్ తెలిపారు.

పోతినేని సుదర్శన్ సంతాపం: పేదల వైద్యుడు నాదెండ్ల కిషోర్ కుమార్ మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తీవ్ర సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలిపారు. మండలంలోని ఆయన ఆప్త మిత్రులు ఎనమద్ది శ్రీనివాసరావు, తేనె వెంకటేశ్వర్లు, పారా శ్రీనివాసరావు, ఏనుగు వెంకటేశ్వరరావు, మచ్చ గురవయ్య, తెల్లాకుల శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, టిడిపి నాయకులు తీవ్ర సంతాపం తెలిపారు.


## సిగ్గుమాలిన ప్రకటనలతో పబ్బం గడుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

**సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు**



బోనకల్ సెప్టెంబర్ 21ఈరోజు ప్రతినిధి: బుధవారం సిపిఐ నుండి కొన్ని కుటుంబాలు బీ ఆర్ఎస్ లో చేరినట్లుగా వచ్చిన ప్రకటనను తీవ్రంగా సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తీవ్రంగా ఖండించారు. వాస్తవానికి బుధవారం రోజు బిఆర్ఎస్ లోలో చేరిన వాళ్లంతా అంతకుముందు వాళ్ల కార్యకర్తలేనన్నారు. వాళ్లు ఇప్పటివరకు అధికారికంగా చేరకపోయిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 20 కుటుంబాలు చేరాయి 30 కుటుంబాలు చేరాయి అనీ ప్రకటనలు ఇచ్చేవారు వారి పేర్లతో సహా వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా సిపిఐ పార్టీ నుండి బోనకల్ మండల వ్యాప్తంగా వేరే పార్టీలోకి ఏ కార్యకర్త చేరలేదన్న విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. పార్టీలో చేరకపోయినా చేరినట్లు ప్రకటనలు చేయడం, తమ పార్టీ వాళ్లు తప్పు చేసినా వారు తప్పు చేయాలని బుకాయించి ఎదుటి వ్యక్తుల మీద కేసు పెట్టించడం లాంటి నీచ రాజకీయాలు చేయటం బీఆర్ఎస్ కు ఆది వెన్నతో పెట్టిన విద్య అన్నారు. సిపిఐ గా మాకున్న కొద్ది మందిని మా కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారి ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నందునే ఇప్పటివరకు ఏ అధికారం లేకున్నా ప్రజలు మా వైపు నిలబడి ఉన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దని హితవు పలికారు. కలకోట గ్రామంలో 1970 నుండి ఇప్పటివరకు సిపిఐ పంచినవన్నీ భూములు ఏ పార్టీ పంచలేదని, సిపిఐ ఇచ్చినట్లుగా ఇళ్ల పట్టాలు ఇంతవరకు ఏ పార్టీ కూడా ఇప్పించలేకపోయాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాయనపేట కలకోట గ్రామాలలో నివసిస్తున్న దళితులకు చేపల చెరువును దక్కే విషయమై పీడిత ప్రజల ఆశాజ్యోతి అమరజీవి తూము ప్రకాష్ రావు తమ సర్వస్వాన్ని ధారపోచిన విషయం ఈ ప్రాంత ప్రజలందరికు తెలుసు అన్నారు. నేటికీ ఆయనను ప్రజలు మర్చిపోక పోవటానికి గల కారణం ఆయన చేసిన సేవే నన్న విషయాన్ని గమనించాలన్నారు. అప్పటి శాసనసభ్యులు రజబ్ అలీ, పువ్వాడ నాగేశ్వరరావు లు కలకోట గ్రామానికి కరెంటు తెప్పించడంతోపాటు లెఫ్ట్ ఇరిగేషన్,ముస్లిమ్స్ కాలనీ లను తెప్పించిన విషయం నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఏ అధికారంలో లేకపోయినా కలకోట రాయన్నపేట గ్రామాల అభివృద్ధికి సిపిఐ చేసిన మేలుతో పోల్చుకుంటే 9 సంవత్సరాల అధికారంలో ఉన్న బీ ఆర్ఎస్ చేసింది దిగదుడుపేనున్నారు. ఈ విషయంలో ఎక్కడ చర్చ పెట్టినా పాల్గొనటానికి మేము సిద్ధమేనని ఆయన ఈ సందర్భంగా సవాలు చేశారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అసత్య ప్రచారాలు మానుకొని సత్యం వైపు నడవాలని ఆయన సూచించారు.

## జి వి ఆర్ కాంట్రాక్టర్ నిర్మించిన అక్రమంగా నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 21, ఈరోజు ప్రతినిధి: జి వి ఆర్ కాంట్రాక్టర్ నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన అక్రమంగా నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ నయీం పాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సింగపూర్ గ్రామం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో మట్టి తవ్వకాల పనుల కోసం జి వి ఆర్ అనే కాంట్రాక్టర్ కు నాలుగు సంవత్సరాల టెండర్ ఇవ్వడంతో ఈ టెండర్ పనులు చేయడానికి క్యాంపు ఏర్పాటు కోసం శ్రీరాంపూర్ సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న స్థలాన్ని అప్పగించ గా ఈ స్థలంలో జి వి ఆర్ కాంట్రాక్టర్ అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని నస్పూర్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ అక్రమ కట్టడాలపై ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సిగ్గుమాలిన రాజకీయాలు మానుకోండి



బోనకల్ ,సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: కలకోట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నుంచి 40 కుటుంబాలు చేరారన్న బూటకపు ప్రచారాన్ని చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు సవాలుగా సిగ్గుమాలిన రాజకీయాలు మానుకోండి బిఆర్ఎస్ నాయకుల్లారా అంటూ రాష్ట్ర పీసీసీ సభ్యులు పైడిపల్లి కుమార్ తీవ్రంగా ఖండించారు. కలకోట గ్రామంలో పైడిపల్లి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని అన్నారు .మధిర సీటు కాదు కదా! పైడిపల్లి కిషోర్ కుమార్ గేటు కూడా మీరు తాకలేరంటూ ఎద్దేవా చేశారు. కనీసం ఒక్క కార్యకర్త కూడా పార్టీ మారే పరిస్థితిలో లేరని,గతంలో కూడా ఎన్నడు ఈ విధమైన దాఖలాలు లేవని, భవిష్యత్ లో కూడా ఉండవని స్పష్టం చేశారు. వారి పార్టీ నాయకులకే కండువాలు కప్పుతు కుటిల రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ అడుగుజాడల్లోనే కలకోట కాంగ్రెస్ ప్రజలంతా ఉన్నారని ముక్తకంఠంతో చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి కండువాలు కప్పుకుంటే పథకాలు అందిస్తామని బీఆర్ఎస్ నాయకులూ ఎన్ని కుయుక్తులు పన్నిన గ్రామంలోని ప్రజలతో పాటు, మండల,రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చారని అందుకు సంకేతంగానే తూక్కుగూడలో జరిగిన విజయభేరి సభ నిదర్శనం అంటూ తెలియజేశారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పడిన వందరోజుల్లోనే ఆరు గ్యారెంటీ కార్డులతో ఇచ్చిన వాగ్దానాలని నెరవేర్చుతామని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించేందుకు సిద్ధమయ్యారని ఇది బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక డమ్మీ చేరికల డ్రామా ఆడుతున్నారని ఆయన తీవ్రంగా ఖండించారు.

# నియంత పాలన అంతం చేయడానికి పార్టీ మారాను

## బాల్క సుమన్ ఇక్కడి ప్రజలను బానిసలుగా చూస్తున్నాడు

## ప్రశ్నిస్తే నాటి రజాకార్లను తలపించేలా దాడులు చేస్తున్నారు

## పార్టీ మారినందుకు చెన్నూరు ప్రజలు క్షమించి ఆదరించండి



మంచిర్యాల బ్యూరో, ( మందమర్రి,) సెప్టెంబర్ 21, ఈరోజు ప్రతినిధి: చెన్నూరు ప్రజల స్వేచ్ఛ ను హరించి , ప్రశ్నించేవారిపై దాడులకు తెగబడుతూ నియంత లా వ్యావహారిస్తున్న ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆగడాలను అరికట్టడానికి పార్టీ మారినట్లు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు అన్నారు. గురువారం ఆయన నివాసంలో జడ్పీ చైర్పసన్ నల్లాల భాగ్యలక్ష్మి తో కలిసి మిడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో సుమన్ రజాకార్ల పాలనను కొనసాగిస్తున్నారని ,గొప్పలు తప్పా అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. తెలంగాణ లో ఆంధ్ర పాలన అంతం చేస్తే రజాకార్ల పాలన వచ్చిందని, దీనిని కూడా తరిమేయాలని కోరారు. రెండు సార్లు పార్టీ మారడం పట్ల తన ఆవేశంతో ,తన పరిస్థితిని వివరించిన ఆయన చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రేస్ కార్యకర్తలకు, నాయకులకు, తన అభిమానులకు క్షమాపనలు కోరుతున్నానని పేర్కొన్నారు, చెన్నూర్ ను పట్టిపీడిస్తున్న ఒక రజాకార్ ను ఎదుర్కొనేందుకే తెలంగాణ ఇచ్చిన కాంగ్రేస్ పార్టీ, నన్ను ఆయుధంగా మల్చుకోవాలనుకుందని తెలిపారు. కానీ బిఆర్ఎస్ మోసాలు, పొరపాట్ల వల్ల గతంలో తడబాటుకు గురయ్యానని, ఇప్పుడు రజాకార్ పై, ఆ రజాకర్ ను మన పైకి పంపిన ఆధునిక నిజాం పై పోరాడేందుకు నా చెన్నూర్ నియోజకవర్గ ప్రజల చేతిలో పదునయిన ఆయుధంగా మారేందుకు తెగింపుతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఎమ్మెల్యే బాల్క సుమన్ టీ.ఆర్.ఎస్. కార్యకర్తలను, నాయకులను గంజిలో ఈగల్లెక్క తీసి వెయ్యడం, ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో పాటు అభివృద్ధి ని ప్రకటన లకే పరిమితం చేశాడని పేర్కొన్నారు. ఆత్మ గౌరవ పోరాటాలు, అస్తిత్వ పోరాటాలు, చేసిన చెన్నూరు ప్రజలు, నేడు ఆ ఆత్మగౌరవాన్ని కోల్పోవాల్సి నా దుస్థితి ఏర్పడిందని అన్నారు. స్వేచ్ఛ రాజకీయాల కోసం మరో పోరాటం తప్పదని ,ఆ పోరాటం నయా రజాకార్లు అర్నునా కేసిఆర్, బాల్క సుమన్ లపైనే నని పేర్కొన్నారు. వలస పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ సాధనకు పోరాడిన నేను సుమన్ నియంత పోకడలను సహించలేక అధిష్టానానికి నాకు తోచిన మార్గాల ద్వారా తెలియజేశాను. కానీ కేటీఆర్ కానీ కేసీఆర్ కానీ నా విన్నపాలను పట్టిచ్చుకోలేదని పేర్కొన్నారు. సుమన్ నన్ను కూడా రాజకీయంగా నిర్వీర్యుణ్ణి చేయాలని చూశాడని కానీ నాకు తోడుగా చెన్నూరు ప్రజలు ఉండగా బయపడకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వడమే కాదు, సామాజిక న్యాయానికి కట్టుబడి వుంది. తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలం ఇవ్వాలని కూడా నిర్ణయించింది. అందుకే తెలంగాణ ఉద్యమకారులను మోసం చేసిన, చివరకు పార్టీ పేరులో కూడా తెలంగాణ పేరును తీసివేసిన పార్టీలో వుండటం కంటే తెలంగాణ ఉద్యమ కారులను, ప్రజలను గౌరవించిన కాంగ్రేస్ లో చేరడమే మేలని కాంగ్రేస్ లో చేరాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం నరేష్. ఎండి ఇబ్రహీం. ప్రభాకర్. బచ్చలి భీమయ్య కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి: అన్నారుగూడెం సెక్రటరీ వేణు



తల్లాడ, సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: గ్రామాన్ని పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు పరిశుభ్రతను పాటించాలని అన్నారుగూడెం గ్రామ సెక్రెటరీ పొరళ్ల వేణు సూచించారు. గురువారం గ్రామంలో స్వచ్ఛతా హే సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ గ్రామంలో వీధులన్నీ శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో కుళ్ళిన కొబ్బరి బోండాలు, పాత టైర్లు, మురికి నీరు నిల్వ ఉండకుండా శుభ్రతను పాటించాలన్నారు. ప్రతిఒక్కరు పరిశుభ్రతను పాటిస్తే రోగాలు దరిచేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.లి

## సేంద్రీయ వ్యవసాయంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు



ఈరోజు ప్రతినిధి: షాబాద్: షాబాద్ మండల్ తాళ్ళపల్లి గ్రామంలో వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి పెంటయ్య జడ్.పి.హెచ్.ఎస్ తాళ్లపల్లి హెచ్ఎం నాగిరెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూరగాయల విత్తనాలు పంపిణీ చేయటం జరిగింది ఈ సందర్భంగా వెల్సన్ ఫౌండేషన్ జిఎం సురేఖ ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి ఇప్పుడున్న కాలుష్యంతో ప్రజలంతా అనారోగ్య బారిన పడుతున్నారు దీనిని అధిగమించడానికి సేంద్రీయ పద్ధతులను అవలంబించాలనీ అన్నారు కూరగాయల విత్తనాలు ఎరువులు లేకుండా సేంద్రియ పద్ధతుల్లో పెంచాలని సూచించారు. కార్యక్రమంలో వెల్స్పన్ ఫౌండేషన్ జిఎం సురేఖ, ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, ఎస్ఎంసి చైర్మన్ జడ్.పి.హెచ్.ఎస్ తాళ్లపల్లి మల్లేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డా.సురభి శ్రీధర్ కు ఐకాన్ అవార్డు



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 21, ఈరోజు ప్రతినిధి: డా.సురభి శ్రీధర్ కు ఐకాన్ అవార్డు దక్కింది. వెలుగు సామాజిక స్వచ్ఛంధ సంస్థ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో పీస్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో అక్టోబర్ 3 న హైదరాబాద్ బొగ్గుల కుంట తిలక్ నగర్ రోడ్డు లోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియం లో ఇంటర్నేషనల్ హానరీ 2023 భారత్ ఐకాన్ అవార్డు అందజేయడం జరుగుతుందని లయన్ డాక్టర్ ఆకుల రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 28 నిరవధిక సమ్మెకు మధ్యాహ్నం భోజనం కార్మికులు



మధిర రూరల్ సెప్టెంబర్ 21ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 28 నిరవధిక సమ్మెను వెల్లునున్న మధ్యాహ్నం భోజనం కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీస్.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో మధిర ఎంఈఓ ఆఫీసు నందు సమ్మె నోటీస్ అందించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించినప్పటి నుండి ఎరియర్స్ సహా జి1. నెం. 8. ప్రకారం చెల్లించాలని, కొత్తమెనూ వివరించాలని, పెండింగ్ బిల్లులు తక్షణం విడుదల చేయాలని మరియు పెరిగిన ధరలతో పోల్చితే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదు. 2022 మార్చి 15న ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2000/- పెంచుతున్నట్లు ప్రకటించారు. జీఓ ఇవ్వడానికి తీవ్రమైన జాప్యం చేసింది. ఈ స్థితిలో యూనియన్ ఏడాది కాలంగా పోరాడిన ఫలితంగా 2023 ఫిబ్రవరి 3న జి.జే.ఎమ్.ఎస్.నెం: 8 విడుదల చేసింది. జిఓ విడుదల చేసిన నాటి నుండి ఎరియర్స్ సహా చెల్లించాలని అనేకూరు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు. మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.జీఓ నెం. 8 ప్రకారం వేతనాలను ఎరియర్స్ సహా చెల్లించాలి. పిండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి. కొత్త మెనూను సవరించాలి. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి.అవసరమైన గ్యాస్ను సబ్సిడీకి ఇవ్వాలి. గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి.అక్రమ తొలగింపులు అరికట్టాలి. రాజకీయ వేధింపులు ఆపాలి. వంట షెడ్డు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలి.కాటన్ బట్టల యూనిఫామ్ ఇవ్వాలి. సామాజిక భద్రత కల్పించాలి. ప్రమాద బీమా, పిఎఫ్ , ఈఎస్ఐ. సౌకర్యం కల్పించాలిఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలి. తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మధిర మండల కన్వీనర్ పడకంటి మురళి, వడ్రానపు మధు మధ్యాహ్న భోజన కార్మికులు కృష్ణకుమారి, చిన్ని, మస్తాన్ బి, దుర్గా,రమ, నిర్మల, కనకదుర్గ మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

## నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 21, ఈరోజు ప్రతినిధి: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నవరాత్రులు అనంతరం నిర్వహించనున్న నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం వినాయక నిమజ్జనం కోసం జిల్లాలోని మంచిర్యాల పట్టణం, గుడిపేట గోదావరి తీరంతో పాటు దండేపల్లి మండలం గూడెం వద్ద గోదావరి నది తీరంలో గుర్తించిన ప్రాంతాలను జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్, సబావత్ మోతిలాల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, మంచిర్యాల ఆర్.డి.ఓ. రాములు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18న వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయని, ఈ నెల 28న మిలాద్-ఉన్-నబి వేడుక ఉన్నందున ప్రజలంతా మత సామరస్యంతో పండుగలను సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. నవరాత్రుల అనంతరం నిమజ్జనోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన ప్రాంతాలలో గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని, భారీ విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో మంచిర్యాల ఎ.సి.పి. తిరుపతిరెడ్డి, మంచిర్యాల, హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల తహశిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలి




ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: : బిజెపి ప్రభుత్వం ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, జాతీయ నాయకులు డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం అంబేద్కర్ చౌక్ ఎదుట అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రావు మాదిగ, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి, 9 సంలు కావస్తున్న, ఇచ్చిన మాటను బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా ఇచ్చిన మాట పై చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీకి బుద్ధి చెబుతామన్నారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుంట మహేష్ మాదిగ, నాయకులుసురేష్ మాదిగ, శ్యామ్ రావు, శ్రీనివాస్, శ్రీకాంత్, తుకారాం,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ కార్పొరేటర్లు



మేడిపల్లి, సెప్టెంబర్21 ఈరోజు ప్రతినిధి: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన గణనాధునికి 3వ రోజు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్,బండారు శ్రీవాణి వెంకట్రావులు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఉప్పల్ ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతుల వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుకుట్ల నరోత్తం రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు వేముల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్ కుమార్, ఏవీ శ్రీధర్ రావు, పారెల్లి సాగర్, కోశాధికారి రెడ్డిమల్ల యాదగిరి, సంయుక్త కార్యదర్శిలు గారేపల్లి శివాజీ, దాసరాజు, జర్నలిస్టులు నరసింహారెడ్డి, శ్రవణ్, బిజెపి నాయకులు గొర్రె కృష్ణ, శ్రీనివాస్ శర్మ, మహంకాళి లక్ష్మణ్, బాలచందర్, శిల్పారెడ్డి, రేవల్లి రాజు, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, బాలకృష్ణ, శ్రావణ్, పాల్గొన్నారు.

## ఉప్పరగూడ సహకార సంఘం ప్రాక్టికల్ స్టడీ టూర్ సిబ్బంది సందర్శించిన తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ గన్ ఫౌండ్రి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ గన్ ఫౌండ్రీ హైదరాబాద్ నుండి 7 వ బ్యాచ్ డిసియం సిఏ కోర్సు పార్టసిపేంట్స్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ భూక్య వెంకన్న అద్యక్షతన కోర్సు కో ఆర్డినేటర్ డి ఆర్ / ఫ్యాకల్టీ ఎ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ప్రాక్టికల్ స్టడీ టూర్ లో బాగంగా రంగా రెడ్డి జిల్లా ఉప్పరిగుడ ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం విజిట్ చేసినారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు టి సుదర్శన్ రెడ్డి , సి ఇ ఓ బి గణేష్ వ్యాపార అభివృద్ధి ప్రణాళిక ప్రకారం గా చేస్తున్న వ్యవహారాలు , సభ్యుల మధ్య సమన్వయం , ఆర్థిక స్వావలంబన , రుణాల మంజూరు , రుణాల రికవరీ , మేనేజ్మెంట్ చర్యలు , డిపార్ట్మెంట్ నిర్దేశాలు , నియమ నిబంధనలు , భవిష్యత్తు ప్రణాళిక ల గురించి మాట్లాడటం జరిగింది . ఈ ప్రాక్టికల్ స్టడీ టూర్ లో పార్టసిపేంట్స్ చాలా సంతృప్తి చెంది , సంఘ యాజమాన్యం నకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జాఇంట్ రిజిస్ట్రార్ , ఆర్ సురేఖ రాణి , జాఇంట్ రిజిస్ట్రార్ , ఆర్ సంగీత , జాఇంట్ రిజిస్ట్రార్ పద్మ , జాఇంట్ రిజిస్ట్రార్ బి వసంత , జాఇంట్ రిజిస్ట్రార్ వై పరిమళా దేవి , డిప్యూటీ రిజిస్ట్రార్ కోర్సు కో ఆర్డినేటర్ ఎ విజయ లక్ష్మి పాల్గొని సంఘ అభివృద్ధి పై వివరించారు . చివరగా ఈ సంఘ సందర్శన కు అనుమతి ఇచ్చిన పాలక వర్గ సభ్యులకు అందరికీ , సి ఇ ఓ శ్రీ బి గణేష్ గారికి , తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ యూనియన్ గన్ ఫౌండ్రీ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ బి అరుణ, సిబ్బంది కి ప్రిన్సిపాల్ వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది .

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



సంగారెడ్డి, ఈరోజు ప్రతినిధి: సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డికి చిత్తశుద్ధి ఉంటే గత ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిలదీస్తున్నాం అని బిజెపి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి రాజేశ్వరరావు దేశ్పాండే అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పలు సమస్యల పరిష్కారం, స్థానిక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో అసెంబ్లీ ఇంచార్జ్ పోచారం రాములు పర్యవేక్షణలో నిరసన ఉపవాస దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి రాజేశ్వరరావు దేశ్పాండే మాట్లాడుతూ... సంగారెడ్డి పట్టణానికి సంబంధించిన చెత్త సేకరణ, డంప్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. నేనే ఎమ్మెల్యేను అన్నట్లుగా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతప్రభాకర్ డబల్ బెడ్రూమ్ ఇండ్లు, ప్లాట్లు బడుగు బలహీన వర్గాలకు ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. ఒక్క డంప్ యార్డ్ ఏర్పాటు చేయలేని ప్రభుత్వం ఉంటే ఎంత పోతే ఎంత అన్నారు. ప్రజలను జాగృతం చేసి హామీలు నెరవేర్చని నాయకులను వెంబడిస్తామని హెచ్చరించారు. నిరసన ఉపవాస దీక్షలో సంగారెడ్డి బిజెపి కౌన్సిలర్లు మందుల నాగరాజు, నాయకులు వాసు, దోమల విజయ్ కుమార్, పవన్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, మాణిక్ రావు, గురునాథ్, రాజు, వెంకట నరసింహారెడ్డి, ఎల్లన్న, ప్రశాంత్, ప్రభాకర్, ఆంజనేయులు, సురేందర్, పాపయ్య, శ్రీనివాస్, రాములు, అరవింద్, సుధాకర్, లింగమూర్తి, సూర్య నాయక్, బిజెపి అసెంబ్లీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజన ప్రజలారా మేలుకోండి..

### మునుగోడులో రాజ్య అధికారాన్ని చేజిక్కించుకుందాం .... ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ



మునుగోడు, ఈరోజు ప్రతినిధి: ఉద్యమాలకు పురుడు పోసిన గడ్డ మునుగోడు నియోజకవర్గం బీసీ ఎస్టీ ఎస్సి బహుజనజనాభా 90%ఉన్న బహుజనల అడ్డ......అగ్రవర్ణాల పాలకుల పాలనలో నష్టపోయిన ఎందరో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బిడ్డల ను మునుగోడు శాసనసభల లో అడుగుపెట్టనివ్వకుండా చూసి బహుజన బిడ్డలు ఎదిగితే మా ఆటలు సాగవని కొందరు రాజకీయ నాయకులు స్వార్థపూరిత కుట్రలతో కుతంత్రాలతో పనిచేస్తున్నారని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి సామి అన్నారు.నేటికి మునుగోడులో దొరల రాజ్యం సాగుతుంది గతంలో కాంగ్రెస్ కమ్యూనిస్టు పాలనలో రెడ్డి, కమ్మ ఆదిపత్యం కొనసాగిందిదళిత బహుజనుల బిడ్డలు ఎదుగుతున్న ఏ రాజకీయ పార్టీ నాయకులు సీటు ఇచ్చి గెలిపించుకోలేకపోయింది పెత్తందారీ వ్యవస్థ లో కొమ్ముకాస్తున్న రెడ్డి వెలమ మాత్రమే 30 సంవత్సరాలుగా ఏలుబడి సాగుతుంది రాష్ట్రంలో అదే తీరుగా ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ తెలుగుదేశం బిజెపి బీఆర్ఎస్ బహుజన బిడ్డలకు రాష్ట్రముఖ్యమంత్రి ఇచ్చింద్రా అన్నారు 90% జనాభా కలిగి ఉన్న కేవలం 10 శాతం ఉన్న రెడ్డి కమ్మ వెల్మలు మాత్రమే రాష్ట్రంలో రాజ్యాధికారాన్ని చేపడుతున్నారు మునుగోడులో రాజ్యాధికారాన్ని చేపడుతున్నారు మునుగోడు బహుజన ఎస్సీ ఎస్టీ మేధావి ప్రజలారా మేలుకోండి ఇకనైనా మునుగోడును ఏలుకోనీ అభివృద్ధిని చేసుకుందాం అనే నినాదంతో ముందుకు సాగుతున్నాంఎవరి మోచేతి నీళ్లు తాగి బతకవలసిన కర్మ లేదు ఓట్లు మనవి- సీట్లు మనవే మన ఓట్లు మనం వేసుకొని మునుగోడును అభివృద్ధి పథంలో ఏలుకుందం ఈ ఓటు హక్కు రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు దానిని అగ్రవర్ణాల వారికి తాకట్టు పెట్టినట్లయితే మన జీవితం మనవే నాశనం చేసుకున్న వాళ్లమైతామన్నారు రాబోయే మునుగోడు ఎన్నికలలో అధికార టిఆర్ఎస్ నుండి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిజెపి నుండి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నుండి చలమల కృష్ణారెడ్డి పాల్వాయి స్రవంతి రెడ్డి వీరికి అధికార పార్టీ నాయకులు కట్టబెట్టాలని చూస్తున్నారుఈ అధికార పార్టీ నాయకులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బిడ్డలు కనిపించడం లేదా విద్యావంతులు మేధావులు అనేక రంగాలలో ఉన్న దళిత బహుజన బిడ్డలు గుర్తించడంలో అధికార పార్టీ నాయకు లకు గుర్తు రావడం లేదు ఎందుకంటే ఎన్నికల్లో బీరు బిర్యానీ ప్యాకెట్స్ డబ్బులు పంచి గెలిచే వారికి టికెట్ ఇస్తారు కానీ సామాన్యుడు చేసిన పాపమేమిటి అగ్రవర్ణాలు వారు చేసిన పుణ్యం ఏమిటి. మాన ఓటుతో గెలిచి మానకు అందనంత అందలానికి ఎక్కి మాన పైనే సవారీ చేస్తుంన్నారు. మునుగోడు నియోజకవర్గం లోని 90% జనాభా ఉన్న బహుజన నాయకులకు ఏరా వేసే చిన్నా చితక పదవుల కోసం ఆశపడి ఉద్యమాన్ని నీరుగారకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు రాబోయే ఎన్నికలలో మునుగోడు శాసనసభ్యునిగా ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన నేను నాకు ఒక అవకాశం కల్పించినట్లయితే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి మునుగోడు నీ సస్యశ్యామలంగా చేస్తానన్నారు


## మానవత్వం చాటుకున్న యుపిఎస్ ఖమ్మంపాడు ఉపాధ్యాయ బృందం



మధిర రూరల్ సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: మండలం పరిధిలో మానవత్వం చాటకున్న. యుపిఎస్ ఖమ్మంపాడు ఉపాధ్యాయులుపాఠశాల నూతన భవన స్థల సేకరణకు 50,000 రూ విరాళంగా ఇచ్చిన ఉపాధ్యాయులు.అభినందించిన కలెక్టర్ విపి.గౌతమ్,జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల.కమల రాజు మన ఊరు మన బడి లో ఎంపికై సుమారు కోటి రూపాయలు తో నిర్మించి ఈరోజు ప్రారంభం కాబడిన ప్రాథమికోన్నత పాఠశాల భవనానికి స్థల సేకరణకోసం గ్రామ సర్పంచ్ దొండపాటి.రుక్మిణమ్మ,గ్రామ పెద్దలు డీసీసీబీ చైర్మన్ దొండపాటి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో నూతన భవన నిర్మాణానికి స్థల సేకరణకు గ్రామం లో విరాళాలు ను సేకరించడం జరిగింది.స్థలానికి గ్రామం లో దాతలు ముందుకు రావడం తో పాటు, వారికి తోడు మేము సైతం అంటూ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్.కె.నాగులు మీరా, టికృష్ణారెడ్డిఎస్.కె,మదార్, కొమ్ము.శ్రీనివాసరావు, బ్రహ్మ రెడ్డి,.సునీత.జ్యోతి విరాళం వితరణ చేసి వారికి ప్రజలు నుండి ప్రజా ప్రతినిధి అభినందనలు శుభాకాంక్షలు

## ఆందోళనలో సెల్ ఫోన్ వినియోగదారులు

హైదరాబాద్ 21 సెప్టెంబర్ ఈరోజు ప్రతినిధి: అలెర్ట్ మెసేజ్ లు .. ఆందోళనలో సెల్ ఫోన్ వినియోగదారులు. చాలా మంది వినియోగదారులకు తమ సెల్ ఫోన్ లో అలెర్ట్ మెసేజ్ లు రావడం తో ఆందోళనకు గురవుతున్నారు. సంక్షిప్త సందేశం సారాంశం ఏమిటంటే....అత్యవసర హెచ్చరిక: తీవ్రమైనది. ఇది భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ విభాగం ద్వారా సెల్ ప్రసారం సిస్టమ్ ద్వారా పంపబడిన నమూనా పరీక్ష సందేశం. దయచేసి ఈ సందేశాన్ని విస్మరించండి ఎందుకంటే మీ వైపు నుండి ఎటువంటి చర్య అవసరం లేదు. ఈ సందేశం నేషనల్ డిజాస్టర్ నిర్వహణ అథారిటీ అమలు చేస్తున్న ప్రయోగం-ఇండియా ఎమర్జెన్సీ అలర్ట్ వ్యవస్థకి పంపబడింది. మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది ప్రజా భద్రత మరియు అత్యవసర సమయంలో సకాలంలో హెచ్చరికలను అందిస్తాయి. సమయముద్ర: 21-09-2023....అంటూ అనేక మార్లు సెల్ ఫోన్లకు మెసేజ్ రావడం తో తమ ఫోన్హాకింగ్ కు గురైనదేమో అని పలువురు వినియోగ దారులు బెంబేలెత్తినారు.మెసేజ్ వచ్చినప్పుడు ఎలాంటి కాల్ చేసుకోవడానికి వీలు లేదు.ఇంటర్నెట్ కూడా ఆగిపోయింది.ఫోన్ పనిచేయడం లేదని పలువురు వినియోగ దారులు తెలిపారు. డిపార్ట్మెంట్ నుండి ఎలాంటి ముందస్తు సమాచారం లేదని అందువల్ల చాలా మంది తమ ఫోన్ హాక్ అయిందేమో అని వినియోగ దారులు ఆవేదన వ్యక్తంచేశారు.




## మాజీ సీఎం చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

### తెలంగాణ టిడిపి నాయకులు పోస్ట్ కార్డు ద్వారా మద్దతు తెలిపిన టిడిపి శ్రేణులు




ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఆధ్వర్యంలో మున్సిపల్ అధ్యక్షుడు రావుల వీరేశం రాష్ట్ర కార్యదర్శి జేలమోని రవీందర్ చంద్రబాబు నాయుడు ను స్కిల్ డెవలప్మెంట్ అవినీతి పేరుతో అక్రమంగా అరెస్టు కు నిరసనగా తుర్కయంజాల్ మునిస్పల్ తెలుగుదేశంఅధ్యక్షులు రావుల వీరేశం అద్యాక్షతన నిరసన తెలుపుతూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జలమొని రవీందర్, అబ్దుల్లాపూర్ మండల అధ్యక్షులు బాల బ్రహ్మ చారి పాల్గొని అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును బేషరతగా విడుదల చేయాలని, లేనిపక్షంలో తెలంగాణ తెగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తో ధర్నాలు, దీక్షలు రాస్తా రోకోలు చేసి రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. బాబుకు మద్దతు గా పోస్ట్ కార్డ్ ద్వారా మద్దతు తెలిపారు.టీటీడీపీ పార్టీ లో నూతనంగా పందిరి చక్రధర్, పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంద్రాణి జనరల్ సెక్రటరీ మురళి గౌడ్, మండల నాయకులు, గండి చెరువు గ్రామ శాఖ అధ్యక్షులు రంగారెడ్డి, గడ్డం దాసు, వెంకటేష్ గౌడ్ కొంద్రు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి పాఠశాలలో ఘనంగా మధిర మండల స్థాయి స్కూల్ గేమ్స్



మధిర రూరల్ సెప్టెంబరు 21 ఈరోజు ప్రతినిధి: మండలం పరిధిలో ఆత్మకూరు గ్రామంలో శ్రీనిధి పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ సోమశేఖర్. ఎంఈఓ ప్రభాకర్, ఆత్కూర్ సర్పంచ్అబ్బూరు సంధ్యా రాణి.విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ఉపయోగం డిఇఓతెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలుగు తీసేందుకు మండల స్థాయి గేమ్స్ నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో ఈరోజు మధిర ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల మండల స్థాయి క్రీడలను స్థానిక ఆత్కూర్ శ్రీనిధి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా నిర్వహించారు. రోజులపాటు ఈ క్రీడలో జరుగుతాయని ఎంఈఓ వై ప్రభాకర్ తెలిపారు. రోజు కో కో అండ్ వాలీబాల్ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థులు చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో ఉపయోగపడతాయని శారీరిక దారుఢ్యం కి ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ముందుగా శ్రీనిధి విద్యార్థులు ఆటపాటలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి స్కూల్ చైర్మన్ అంజన్ బాబు,వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పీఈటీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యుపిఎస్ ఖమ్మంపాడు నూతన భవనం ప్రారంభించిన జిల్లా కలెక్టర్




మధిర రూరల్ సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: మండలం పరిధిలో ఖమ్మంపాడు లో నూతన యుపిఎస్ పాఠశాలను జడ్పీ చైర్మన్ లింగాల.కమలరాజు,కలెక్టర్ వి పిగౌతమ్,విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల.కోటేశ్వరరావు చేతుల మీదగా పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమన ఊరు మనబడి కార్యక్రమం తో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారాయి.జడ్పీ చైర్మన్ లింగాల. కమల రాజువిద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలుకు చేరుకోవాలి వారు తెలిపారు అనంతరం కలెక్టర్ వి పగౌతమ్98 లక్షల రూ లతో పాఠశాల నూతన భవన నిర్మాణంగ్రామస్థులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆర్థిక సహకారం తో భవన నిర్మాణానికి స్థల సేకరణకార్యక్రమం లో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ అభినవ్ ఎంపీపీ మెండెం.లలిత,జిల్లా విద్యాశాఖాధికారి ఏటూరి.సోమశేఖర్ శర్మ,మధిర ఎంఈఓ వైప్రభాకర్, ఎంపీడీవో సిలార్ , గ్రామ సర్పంచ్ దొండపాటి. రుక్మిణమ్మ, మటీసి సామినేని సురేష్ , డి సి సి బి వైస్ చైర్మన్ దొండపాటి.వెంకటేశ్వరరావుపంచాయతీ రాజ్ డి ఈ కె వి కె శ్రీనివాస్,గ్రామ పెద్దలు,పాఠశాల సిబ్బందిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికకాబడిన మండలం లోని ప్రాథమికోన్నత పాఠశాల ఖమ్మంపాడు నూతన భవన నిర్మాణం పూర్తి కాబడి ఈ రోజు జెడ్పి చైర్మన్ లింగాల.కమలరాజు,కలెక్టర్ విపి.గౌతమ్ ,విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల.కోటేశ్వరరావు చేతులు మీదగా ప్రారంభించబడింది.లిఈ సందర్భం గా కమల్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్ఠాత్మకం గా చేపట్టిన మన- ఊరు మన బడి కార్యక్రమం లో కోట్లాది రూపాయలు ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతల కల్పనకు కేటాయించడం తో పాఠశాలల రూపు రేఖలు మారాయని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం తో వి పి ఎస్ ఖమ్మంపాడు పాఠశాలలి మన ఊరు మన బడిలో ఎంపికై నూతన భవనాన్ని పూర్తి చేసుకుని కొత్త హంగులతో ఈ రోజు ప్రారంభం కావడం సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లి దండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలకు పంపి ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలు వినియోగించుకుని తమ పిల్లల బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.పాఠశాల నూతన భవన నిర్మాణం లో స్థల సేకరణకు ముందుకొచ్చి విరాళాలు ఇచ్చిన ఉపాధ్యాయ బృందానికి,గ్రామస్థులందరికి పేరు, పేరు న అభినందనలు తెలియజేశారు.లికలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూలి ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని కాబట్టి విద్యార్థులందరు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని పిలుపునిచ్చారు.ఈలికార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.నాగులు మీరా ఉపాధ్యాయులు టికృష్ణారెడ్డి,ఎస్.కె.మదార్,కొమ్ము.శ్రీనివాసరవు, ఆర్ బ్రహ్మరెడ్డి.సునీత.జ్యోతి,పంచాయితీ సెక్రటరీ కృష్ణా రెడ్డి,పంచాయతీ రాజ్ ఏ ఈ .ప్రదీప్ కుమార్ బి ఆర్ఎస్ నాయకులు చావ.రామకృష్ణ,రావూరి.శ్రీనివాసరావు,చిత్తారు.నాగేశ్వరరావు, కరివేద. సుదాకర్, బొగ్గుల.భాస్కర్ రెడ్డి,రంగిశెట్టి.కోటేశ్వరరావు,గ్రామ పెద్దలు,గ్రామస్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యా మా గోడు వినండి.. మున్సిపాలిటీ ప్రజల కష్టాలు తీరేది ఎన్నడూ ప్రజలు



మధిర సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో ప్రజల కష్టాలు తీరేది ఎప్పుడుకమిషనర్ మీకు మున్సిపాలిటీ ప్రజలపై కోపం ఎందుకు నెల రోజుల క్రితం తవ్వి వదిలేసిన రైల్వే మోరి బాగుపడేది ఎన్నడూపైన ఫోటో ఎక్కడో మారుమూల పల్లెల్లోది అనుకుంటే మీరు పొరబడినట్లే అది మున్సిపాలిటీ పట్టణ నడి బొడ్డు మొన్ననే 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన మధిర మున్సిపాలిటీ. మున్సిపాలిటీ గురించి చెప్పుకుంటూ పోతే పెన్ను లో ఇంక్ ఐపోతుంది గాని సమస్యలు మిగిలివుంటాయి.కమిషనర్ ఎక్కడ వున్నారు మీరు..ప్రజల బాధలు మీకు కనిపించటం లేదా.. మీరు అంటే కార్ ల మీద ఆర్ఓపి మీద వెళ్తారు కానీ పట్టణ ప్రజల సంగతి ఏంటి.నిత్యం,వేల సంఖ్యలో ప్రజలు,విద్యార్థులు ఈ అండర్ బ్రిడ్జి ద్వారానే రాకపోకలు కొనసాగిస్తారు నెలరోజుల క్రితం పైప్ లైన్ ల కోసం తవ్వి అలా వదిలేస్తే ప్రజలు ఆ గోతుల్లో పడి ప్రమాదాలు కొని తెచ్చు కుంటున్నారు.మీరు ఎలాగూ పట్టణాన్ని అభివృద్ధి చేయలేరు కనీసం ఆ గుంతలు అయిన పూడ్చుమని మున్సిపాలిటీ ప్రజలు,మహిళలు, విద్యార్థులు వేడుకుంటున్నారు.

## సరికొండ అప్పలరాజు దంపతులు ప్రత్యేక పూజలు





తల్లాడ, సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తల్లాడలోని రింగ్ రోడ్డు సెంటర్లో తల్లాడ మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా విగ్రహానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తొలి రోజు సరికొండ అప్పలరాజు, మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి దంపతులు, రెండవ రోజు సరికొండ శ్రీనివాసరాజు దంపతులు, మూడవరోజు తల్లాడ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చిత్తంనేడి శివసతీష్, సత్యవరలక్ష్మి దంపతులు పీటలపై కూర్చున్నారు. తల్లాడలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ప్రత్యేకంగా భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు భక్తులు పాల్గొన్నారు.

## బస్వాపురంలో తారురోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సండ్రా..




తల్లాడ, సెప్టెంబర్ 21 ఈరోజు ప్రతినిధి: తల్లాడ మండలంలోని బస్వాపురం గ్రామంలో 4.90 కోట్లతో నిర్మించనున్న తారురోడ్డుకు గ్రామ సర్పంచ్ నూరంపల్లి లక్ష్మీనారాయణతో కలిసి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గురువారం ప్రారంభించారు. తొలుత గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో భారీర్యాలీ నిర్వహించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనకు హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, మేళ్ల తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, పలు అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.



## కృతి శెట్టిపై స్వీట్ సర్ప్రైజ్ ప్లాన్ చేసిన "శర్వా35" మేకర్స్..!

టాలీవుడ్ యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరోస్ లో ఒకడైన టాలెంటెడ్ నటుడు శర్వానంద్ హీరోగా తన కెరీర్ లో 35వ సినిమా ఇప్పుడు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని అయితే దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కిస్తుండగా ఈ చిత్రంలో హీరోయిన్ గా టాలీవుడ్ సెన్సేషన్ హీరోయిన్ కృతి శెట్టి అయితే నటిస్తుంది. మరి ఈరోజు అయితే ఈ టాలెంటెడ్ హీరోయిన్ పుట్టినరోజు కావడంతో మేకర్స్ ఆమెకి బర్త్ డే విషెస్ తెలిపి ఓ బ్యూటిఫుల్ సర్ప్రైజ్ ని అయితే ప్లాన్ చేశామని చెప్తున్నారు. ఈ 11 గంటల 7 నిమిషాలకి అయితే దీనిని రిలీజ్ చేస్తున్నట్టుగా ఓ బ్యూటిఫుల్ పోస్టర్ తో అయితే రివీల్ చేశారు. చాలా ప్లెజెంట్ గా ఈ పోస్టర్ డిజైన్ చేయగా అందులో కృతి బ్యూటిఫుల్ గా కనిపిస్తుంది. ఇక ఈ చిత్రానికి టాలీవుడ్ లో సత్తా చాటిన సంగీత దర్శకుడు హీషం అబ్దుల్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు అయితే నిర్మాణం వహిస్తున్నారు. మరి ఈ వచ్చే ట్రీట్ ఏంటో చూడాలి.





## భారీ యాక్షన్ లో "గుంటూరు కారం"..




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా యంగ్ హీరోయిన్స్ శ్రీ లీల అలాగే మీనాక్షి చౌదరి లు హీరోయిన్స్ గా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న పక్కా మాస్ ఎంటర్టైన్మెంట్ డ్రామా "గుంటూరు కారం" కోసం అందరికీ తెలిసిందే. వీరి కాంబోలో హ్యాట్రిక్ సినిమా ఇది కావడంతో అంచనాలు ఆల్రెడీ పీక్స్ లో ఉండగా సినిమా నుంచి వచ్చిన అన్ని అప్డేట్స్ కూడా మంచి అంచనాలు పెంచాయి. ఇక ఇదిలా ఉండగా ఈ భారీ సినిమా అయితే ఇప్పుడు ఓ క్రేజీ యాక్షన్ షూట్ లో బిజీగా వుంది. ఫుల్ గన్స్ అండ్ కత్తులతో ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లు డిజైన్ చేసిన ఈ సీన్ పలు రోజులు నుంచి షూటింగ్ జరుపుకుంటుంది. మరి ఈ టోటల్ సీక్వెన్స్ ఔట్ పుట్ అదిరే లెవెల్లో వచ్చిందని టాక్. మరి బిగ్ స్క్రీన్స్ లో త్రివిక్రమ్ మార్క్ టేకింగ్ లో మహేష్ ప్రెజెన్స్ ఏ లెవెల్లో పండుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నాడు అలాగే హారిక హాసిని ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## ఫుట్‌బాల్ ఆటగాడు డేవిడ్ బెక్ హాంపై డాక్యు సిరీస్

కొందరు చదువులో రాణిస్తే, మరికొందరు ఆటల్లో రాణిస్తారు. ఈ రెండో కోవకే చెందినవాడు అతడు. డేవిడ్ బెక్ హామ్ ప్రపంచంలోని అత్యంత పాపులర్ ఫుట్‌బాల్ ఆటగాళ్ళలో ఒకరిగా చరిత్రకెక్కాడు. అతని కెరీర్ మొత్తంలో మాంచెస్టర్ యునైటెడ్ కోసం ప్రధానంగా ఆడాడు. బెక్ హాం పాప్ సంస్కృతిలో ప్రకటనల ద్వారా అనేక ప్రదర్శనలలో తెరపై కూడా ప్రధాన పాత్ర పోషించాడు. బెక్‌హామ్ కొంతకాలంగా రిటైర్ అయి విశ్రాంత దశలో ఉన్నాడు. ఇంతలోనే ఇప్పుడు అతనిపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ త్వరలో విడుదల కానుంది. మేటి ఆటగాడి జీవితంపై 4-భాగాల డాక్యుమెంట్-సిరీస్ అక్టోబర్ 4న ప్రసారం కానుంది. తాజాగా డాక్యుమెంటరీ సిరీస్ ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్‌లో బెక్‌హామ్ చిన్న పిల్లవాడిగా ఉన్నప్పుడు "నేను ఎప్పుడూ స్కూల్‌లో బాగా రాణించలేదు'' అని డైలాగ్ చెబుతున్నారు. చిన్నప్పుడు తాను చేయాలనుకున్నదంతా ఫుట్‌బాల్ ఆడడమేనని చెప్పాడు. డాక్యుమెంటరీలో అతని భార్య విక్టోరియా బెక్‌హామ్‌ను కూడా కనిపించారు. తాము ఒక సంబంధంలోకి వచ్చాక దానిని రహస్యంగా ఉంచగలిగామని వెల్లడించింది. మేం కార్ పార్కింగ్ ప్లేస్ లో కలుసుకుంటాము. అది వినిపించేంత సీడీ కాదు... అని చెబుతుండగా.. బెక్ హాం దానిని క్లాసి అని వ్యాఖ్యానించాడు. అలెక్స్ ఫెర్గూసన్ బెక్‌హామ్‌తో తన సంఘర్షణ గురించి ఈ డాక్యు సిరీస్ లో చర్చించాడు. బెక్ హాం గతంలో మాంచెస్టర్ యునైటెడ్ మేనేజర్ అలెక్స్ ఫెర్గూసన్‌తో విభేదించాడు. కీర్తిప్రతిష్ఠలు పాపులారిటీ గురించి చర్చించే క్రమంలో బెక్ హామ్ మాట్లాడుతూ.. విజయం తన తలకెక్కలేదని చెప్పాడు. అయితే ఫెర్గూసన్ కి అది బాగా ఎక్కిందని కూడా అభిప్రాయపడ్డాడు. అంతేకాకుండా రియల్ మాడ్రిడ్‌లో తన నాలుగు సంవత్సరాల పదవీ కాలం, అది తనకు సమస్యగా మారిందని చెప్పాడు. నేను తినలేదు.. నిద్రపోలేదు... ఇది నాపై భారం వేసింది.. అని బెక్‌హామ్ చెప్పాడు. డాక్యుమెంటరీకి అకాడమీ అవార్డు గ్రహీత ఫిషర్ స్టీవెన్స్ దర్శకత్వం వహించారు. డేవిడ్ గార్డనర్ - గ్యారీ నెవిల్లే ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా కొనసాగుతున్నారు.




## రవితేజ-గోపిచంద్ సినిమాలో శ్రీలీల కాదట..





మాస్ మహారాజ రవితేజ – నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కలిసి నటించనున్నారా వీరిద్దరి కలయికలో ఓ మూవీ తెరకెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయా అంటే... అవుననే సమాచారం చిత్రసీమలో చక్కర్లు కొడుతోంది. ఈ కాంబోలో సినిమా దాదాపుగా ఖాయమేనని అంటున్నారు. వివరాల్లోకి వెళితే.. రవితేజ – దర్శకుడు గోపీచంద్ మలినేనిది బ్లాక్ బస్టర్ హిట్ కాంబినేషన్ అన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరి కాంబోలో హ్యాట్రిక్ హిట్స్ వచ్చాయి. 'డాన్ శీను'తో మొదలైన వీరి ప్రయాణం ఆ తర్వాత 'బలుపు', 'క్రాక్' చిత్రాలు వచ్చి బాక్సాఫీస్ ముందు మంచి విజయం సాధించాయి. దీంతో ఇప్పుడు ఈ కాంబో నాలుగో సినిమా చేసేందుకు సిద్ధం అయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ నాలుగోసారి రిపీట్ కానున్న కాంబో సినిమాను నిర్మిస్తోంది. 'వీర సింహా రెడ్డి' వంటి భారీ విజయం తర్వాత ఆ బ్యానర్‌లో గోపీచంద్ మలినేని చేస్తున్న సినిమా ఇది. నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి కలిసి ఈ సినిమాను గ్రాండ్‌గా ప్రొడ్యూస్ చేస్తున్నారు. అయితే ఈ చిత్రంలో హీరోయిన్‌గా శ్రీలీల అన్నారు. కానీ ఇప్పుడు రష్మిక మందన్నా నటించనుందని కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. రీసెంట్‌గా మేకర్స్ రష్మికను సంప్రదించగా.. ఆమె కథకు ఓకే చెప్పారని తెలిసింది. ఇప్పటివరకు రవితేజ – రష్మిక కలిసి సినిమా చేయలేదు. కాబట్టి వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే.. కొత్తగా ఉంటుందని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారట. ఎలాగో రష్మికకు నార్త్ ఇండియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంది. ఇప్పటికే ఆమె గుడ్ బై, మిషన్ మజ్ను, యానిమల్‌లో నటించారు. యానిమల్ త్వరలోనే రిలీజ్ కానుంది.


ప్రస్తుతం పుష్ప 2, ధనుష్ 51వ సినిమాలో కూడా నటిస్తోంది. ఇకపోతే మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలోనే ఆమె 'పుష్ప' చేసింది. 'పుష్ప 2' చేస్తోంది. రష్మిక పాన్ ఇండియా క్రేజ్ కూడా తమ సినిమాకు కలిసొస్తుందని మైత్రీ మూవీ మేకర్స్ ఆమెను ఓకే చేశారట. కాగా, రవితేజ, గోపీచంద్ మలినేని సినిమాకు తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే రవితేజ-తమన్ కాంబోలో వచ్చిన 'బలుపు', 'క్రాక్' మ్యూజికల్‌గా మంచి హిట్ అయ్యాయి. అలాగే గోపిచంద్-తమన్ కాంబోలో వచ్చిన 'బాడీగార్డ్', 'బలుపు', 'పండగ చేస్కో', 'విన్నర్', 'క్రాక్', 'వీరసింహారెడ్డి' కూడా మ్యూజికల్‌గా బానే ఉన్నాయి.

## త్రివిక్రమ్ - బన్నీ.. స్టార్ట్ అయ్యేది అప్పుడే..

సినిమా ఇండస్ట్రీలో హీరో డైరెక్టర్ కాంబినేషన్స్ కు ఏ స్థాయిలో క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక టాలీవుడ్ ఇండస్ట్రీ లో అలాంటి కాంబినేషన్స్ లిస్టు చాలా పెద్దగానే ఉంది. ఇక అల్లు అర్జున్ తనతో కనెక్ట్ అయిన ఏ దర్శకుడితో అయినా సరే మరోసారి సినిమా చేసేందుకు ఎంతో ఆసక్తిని చూపిస్తూ ఉంటాడు. అవసరమైతే తన సలహాలతో దర్శకుడు టాలెంట్ను మరింత బయటకు తీసే ప్రయత్నం కూడా చేస్తూ ఉంటాడు. సుకుమార్ ఫ్యాన్ ఇండియా రేంజ్ లో సక్సెస్ కొట్టాడు అంటే అందులో బన్నీ పాత్ర చాలా ఎక్కువగానే ఉంది. అయితే త్రివిక్రమ్ స్థాయిని కూడా మరో లెవల్ కు తీసుకువెళ్లాలని అల్లు అర్జున్ ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. వీరి కాంబినేషన్లో ఇప్పటికే జులాయి సన్నాఫ్ సత్యమూర్తి, అల.. వైకుంఠపు రములో.. మూడు సినిమాలు వచ్చాయి. ఈ మూడు కూడా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి. అయితే మరోసారి అల్లు అర్జున్ త్రివిక్రమ్ కాంబినేషన్లో సినిమా రాబోతుంది అని అధికారికంగా క్లారిటీ అయితే వచ్చేసింది. అయితే ఈ ప్రాజెక్టు ఎప్పుడు మొదలవుతుంది అనే విషయంలో మాత్రం కొంత కన్ఫ్యూజన్ అయితే క్రియేట్ అవుతుంది. ఎందుకంటే అల్లు అర్జున్ సందీప్ రెడ్డి తో కూడా ఓ సినిమాకు ముందే కమిట్ అయ్యాడు. ఇక లిస్టులో మరి కొంత మంది దర్శకులు ఉన్నప్పటికీ ముందుగా అయితే సందీప్ రెడ్డి వంగ త్రివిక్రమ్ ప్రాజెక్టులను బన్నీ సెట్స్ పైకి తీసుకువెళ్లనున్నాడు. అయితే అన్ని కుదిరితే త్రివిక్రమ్ ప్రాజెక్టును 2024 ఆగస్టు తర్వాత మొదలుపెట్టాలి అని ఆలోచనలో కూడా ఉన్నారట. ఆలోపు త్రివిక్రమ్ బౌండెడ్ స్క్రిప్టును సిద్ధం చేసుకోవాలని అనుకుంటున్నాడు ప్రస్తుతం గుంటూరు కారం సినిమాతో బిజీగా ఉన్నా త్రివిక్రమ్ ఈ ప్రాజెక్టును సంక్రాంతికి విడుదల చేయాలని ఫిక్స్ అయ్యాడు. ఇక అల్లు అర్జున్ కోసం ఇదివరకే కథ కూడా సిద్ధమయ్యింది. ఇక పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా మళ్లీ బౌండెడ్ స్క్రిప్టివ్ సిద్ధం చేయాలి అని బన్నీ కూడా సలహాలు ఇచ్చాడు. ఇక దానికోసం మరో నాలుగు నెలల సమయం తీసుకునే అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ 2024లో పుష్ప 2 విడుదలైన వెంటనే ప్రాజెక్ట్ షూట్ మొదలుపెట్టాలని అనుకుంటున్నారు.




## ప్రముఖ సంస్థకి "స్కంద" నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రామ్ పోతినేని హీరోగా లేటెస్ట్ స్టార్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం "స్కంద" కోసం అందరికీ తెలిసిందే. మరి రామ్ సహా బోయపాటి శ్రీను నుంచి పాన్ ఇండియా లెవెల్లో ఫస్ట్ రిలీజ్ కి వస్తున్నా ఈ చిత్రం డీసెంట్ బజ్ ని అయితే సెట్ చేసుకుంది. ఇక ఈ సినిమా హిందీలో పెర్ఫామెన్స్ ఎలా ఉంటుంది అనేది అందరిలో ఆసక్తి ఉండగా రామ్ హిందీ డబ్బింగ్ చిత్రాలతో అయితే హిందీ ఆడియెన్స్ లో మంచి రీచ్ ఉంది. దానిని ఇప్పుడు స్కంద తో టెస్ట్ చేస్తుండగా ఈ సినిమా హిందీ డిస్ట్రిబ్యూషన్ ని అయితే ప్రముఖ సంస్థ జీ స్టూడియోస్ వారు సొంతం చేసుకున్నారు. మరి అక్కడ గ్రాండ్ గా సినిమాని రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి జీ స్టూడియోస్ వారు ఆల్రెడీ "గదర్ 2" తో ఆల్ టైం రికార్డు హిట్ ని బాలీవుడ్ లో అందుకున్న సంగతి తెలిసిందే. దాని తర్వాత వారి నుంచి స్కంద ఇప్పుడు వెళ్లబోతుంది. మరి దీనికి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.



Edited, Printed Published & Owned by ASVI Media Pvt, Printed at ASVI Media Pvt Ltd, Road no 10 Banajarahills Hyderabad-500080. TS.
And Published at Road no 10 Bnajarahills Hyd-80. ASVI Media RNI TELTEL/2021/55761.